ఎస్ఎస్ఏలో పార్ట్‌టైం ఉద్యోగుల తొలగింపు - ఎన్నికల విధులకు రావాలని ఆదేశం

నవతెలంగాణ-హన్మకొండ

తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ సమగ్ర శిక్షలో పనిచేస్తున్న పార్ట్ టైం ఉపాధ్యాయులకు తెలంగాణ ప్రభుత్వం ఝలక్ ఇచ్చింది. సమగ్ర శిక్షలో పాఠశాల స్థాయిలో పనిచేస్తున్న సుమారు 2300 మంది ఒప్పంద ఉపాధ్యాయులను పాఠశాల చివరి పని దినం ఈ నెల 23న విధుల నుండి తొలగిస్తున్నట్లు రాష్ట్ర విద్యాశాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. అయితే వీరికి ఎన్నికల విధుల్లో డ్యూటీ చేయాలని తిరిగి జీఓ జారీ చేయడం విడ్డూరంగా ఉందని ఉద్యోగులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కార్యాలయంలో జరిగిన తెలంగాణ పార్ట్ టైం ఇన్‌స్ట్రక్టర్స్ స్ట్రగుల్ రాష్ట్ర కమిటీ సమావేశంలో కమిటీ గౌరవ అధ్యక్షులు తిరువరంగం ప్రభాకర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో 12 నెలలకు నిధులు విడుదల చేసినప్పటికీ రాష్ట్ర విద్యాశాఖ అధికారులు పాఠశాలలో పనిచేస్తున్న ఒప్పంద ఉద్యోగులకు కేవలం 10 నెలల వేతనాలు ఇచ్చి రెండు నెలల వేతనాలు ఇవ్వకుండా ఉద్యోగంలో నుండి టర్మినేషన్ చేసి వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

జిల్లా నాయకులు ఉపేందర్ మాట్లాడుతూ ఉద్యోగంలో నుండి టర్మినేషన్ చేసి ఎన్నికల విధులకు హాజరుకావాలని ఉత్తర్వులు ఇవ్వడం విడ్డూరంగా ఉందని మేము టర్మినేషన్‌లో ఉండగా ఏ విధంగా ఎన్నికల విధులకు హాజరుకావాలని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గత 12 సంవత్సరాల నుండి అతి తక్కువ వేతనాలతో పనిచేస్తున్న పార్ట్ టైం ఇన్‌స్ట్రక్టర్లను టర్మినేషన్ చేసే విధానం ఎత్తివేస్తూ వెంటనే విధుల్లోకి తీసుకోవాలని రీ ఎంగేజ్‌మెంట్ ఉత్తర్వులు రాని పక్షంలో ఎన్నికల విధులు బహిష్కరిస్తామని స్పష్టం చేశారు.

పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్లను విధుల్లోకి తీసుకోవాలి : రవీందర్ రాజు, టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు



గత 12 ఏళ్లుగా సమగ్ర శిక్షలో పనిచేస్తున్న పార్ట్ టైం ఇన్‌స్ట్రక్టర్‌లను విధుల్లోకి తీసుకోవాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మానవత దక్పథంతో ఆలోచించి వారిని విధుల్లోకి తీసుకున్న తర్వాత ఎన్నికల విధులకు హాజరు కావాలని జీవో ఇవ్వాలి.

పాలీసెట్‌కు అనూహ్య స్పందన

నవతెలంగాణ-వరంగల్



రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాలిటెక్నిక్ కళాశాలల్లో ఇంజినీరింగ్, నాన్-ఇంజినీరింగ్, అగ్రికల్చర్, వెటర్నరీ మొదలగు డిప్లొమా కోర్సుల్లో అడ్మిషన్ల కొరకు నిర్వహించే పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష (పాలీసెట్-2024) దరఖాస్తులకు వరంగల్, హనుమకొండ, కాజీపేటల నుండి అనూహ్య స్పందన వచ్చిందని ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రధానాచార్యులు డాక్టర్ బైరి ప్రభాకర్ తెలిపారు. ఇప్పటి వరకు జిల్లాలో వున్నా 12సెంటర్స్‌లో అనూహ్యంగా 5200 దరఖాస్తులు రాగా ఇంకా ఈ సంఖ్య పెరిగే అవకాశం వుంది. ఈ పరీక్ష మే నెల 24వ తేదీన వరంగల్, హనుమకొండలోని 12సెంటర్లలో నిర్వహిస్తారన్నారు. ఈ పరీక్షా దరకాస్తులకు విద్యార్థులు, తల్లిదండ్రుల కోరిక మేరకు ఈనెల 28 వరకు పొడగించినట్లు పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీలు రూ.250, ఇతరులు రూ. 500లు చెల్లించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చునని, రూ.100 అపరాధ రుసుంతో ఏప్రిల్ 30 వరకు, రూ.300 లు అపరాధ రుసుంతో మే 20 వరకు దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. సత్వర ఉపాధి కోసం, స్వయం ఉపాధి కోసం పాలిటెక్నిక్ విద్య అత్యంత ఉపయోగమైనదని, మన పట్టణ విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని కో-ఆర్డినేటర్ కోరారు.

గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ దాడులు

నవతెలంగాణ-ఖానాపురం



మండలంలోని నాజీ తండా, బొటిమీది తండా, గూడూరు ఎక్సైజ్‌స్టేషన్ పరిధిలోని గూడూరు మండలంలోని లక్మన్ తండా తో పాటు పలు గ్రామాలలో వరంగల్ ఎన్ఫోర్స్మెంట్, టాస్క్ ఫోర్స్ వరంగల్, నర్సంపేట ఎక్సైజ్ స్టేషన్, గూడూరు ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది కలసి శుక్రవారం గుడుంబా స్థావరాలపై దాడుల నిర్వహించి నాటు సారాను స్వాధీనం చేసుకొని పలువురుపై కేసు నమోదు చేసినట్లు నర్సంపేట ఎక్సైజ్ సీఐ నరేష్‌రెడ్డి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎక్సైజ్ డైరెక్టర్ కమలహాసన్‌రెడ్డి ఆదేశాల మేరకు అసిస్టెంట్ కమిషనర్ నాగేందర్‌రావు ఆధ్వర్యంలో గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించి 14 మందిపై కేసులు నమోదు చేసి, 9 మందిని అరెస్టు చేశామన్నారు. 175 లీటర్ల నాటుసారా, 30 కిలోల చెక్కెర స్వాధీనం చేసుకొని, 5900 లీటర్ల చెక్కెర పానకాన్ని దాడులలో ధ్వంసం చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ నాగేశ్వర్ రావు, టాస్క్ ఫోర్స్ సీఐ రమేష్ చందర్, గూడూరు సీఐ భిక్షపతి, ఎస్సై లు శార్వాణి, రాజేశ్వరి, శిరీష తదితర సిబ్బంది పాల్గొన్నారు.

రౌడీ షీటర్లకు పోలీసుల కౌన్సిలింగ్

నవతెలంగాణ-నెక్కొండ



రానున్న పార్లమెంటు ఎన్నికల పోలింగ్ సందర్భంగా నెక్కొండలోని రౌడీషీటర్లకు, నేర చరిత్ర కలిగిన వ్యక్తులకు నర్సంపేట ఏసీపీ కిరణ్‌కుమార్ శుక్రవారం కౌన్సిలింగ్ నిర్వహించారు. సిఐ చంద్రమోహన్, ఎస్ఐ మహేందర్ ఆధ్వర్యంలో నేర చరిత్ర కలిగిన వ్యక్తులను స్టేషన్కు పిలిపించి ఏసిపి కౌన్సిలింగ్ నిచ్చారు. ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు పాల్పడకుండా జాగ్రత్తగా ఉండాలని ఎలాంటి ఆరోపణలు వచ్చిన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల పోలింగ్ సాగేలా ప్రతి ఒక్కరు సహకరించాలని ఎన్నికల విధులకు ఆటంకం కలిగిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు.

హనుమాన్ దేవాలయానికి విరాళాలు

నవతెలంగాణ-గీసుకొండ



మండలంలోని రాంపురంలో నిర్మిస్తున్న నూతన హనుమాన్ దేవాలయానికి, ధ్వజస్తంభ, నవగ్రహాల నిమిత్తం రూ.2.53లక్షలు విరాళం సింగరి రాజకుమార్ అందజేయగా వైస్ ఎంపీపీ రడం శ్రావ్యభరత్,మాజీ సర్పంచ్ గోపి, గ్రామస్తులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. మరి కొందరు దాతలు దర్శనాల రాజు ,కుమారస్వామి ఇరువురు రూ.25వేల , తాబెటి వీరస్వామి రూ.2500, తాబెటి నరేందర్ రూ.10116, మాజీ ఉప సర్పంచ్ శివ రూ.10వేలు విరాళాన్ని ఆలయ కమిటీ చైర్మన్ తాబేలు వెంకటేశ్వర్లకి అందజేశారు. ఈ కార్యక్రమంలో బొమ్మ గాని చందర్, బాలస్వామి, కొర్నేలు, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మట్టి తరలింపును అడ్డుకున్న యువత

నవతెలంగాణ-చెన్నారావుపేట



చెరువులో నుండి మట్టిని ఆరేళ్లుగా అక్రమంగా తరలిస్తూ ప్రజల ఆస్తిని సొమ్ము చేసుకుంటుండడంతో ఆగ్రహించిన యువకులు ఈ విషయంపై తహశీల్దార్, పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు వాహనాలు స్వాధీనం చేసుకున్న సంఘటన మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన చింతకింది వంశీకృష్ణ గత ఆరేళ్లుగా అనుమతులు లేకుండా గ్రామాల్లోని పలు చెరువుల్లోని మట్టిని అక్రమంగా తవ్వుతూ మిగిలిన మట్టిని తన సొంత ఇంటిలో నిలువ చేస్తూ గ్రామస్తుల అవసరాల రీత్యా వారికి అధిక ధరలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నాడు. ఈ విషయం గ్రామ యువకుల దృష్టికి రాగానే అక్రమ మట్టిని తరలిస్తున్న వంశీకృష్ణకు చెందిన జేసీబీ, ట్రాక్టర్‌లని అడ్డుకొని స్థానిక తహశీల్దార్, పోలీసులకి సమాచారం ఇవ్వడం జరిగింది. వెనువెంటనే అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని వాహనాలను స్వాధీన పరచుకున్నారు.

ఇతని పైన పోలీసులు కేసు నమోదు చేసి, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని గ్రామ యువకులు డిమాండ్ చేశారు. గతంలో తీసిన గుంతలను పరిశీలించి, తన ఇంటి దగ్గర డంప్ చేసిన మొరం, మట్టిని స్వాధీన పరచుకొని భవిష్యత్‌లో ఇలాంటివి పునరావృతం కాకుండా అతనిపైన చట్ట రీత్యా తగిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు, యువకులు వట్టే శ్రీనివాస్, కటుకూరి రాజిరెడ్డి, దొనకొండ కరుణాకర్‌రెడ్డి, వట్టే చిన్న శ్రీనివాస్ రెడ్డి లతో పాటు యువజన నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

సాగునీరు అందించలేని అసమర్థ ప్రభుత్వం

నవతెలంగాణ-శాయంపేట

రైతు సంక్షేమమే ధ్యేయంగా చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం పంటలకు సాగునీరు అందించకపోవడంతో మొక్కజొన్న, వరి పంటలు పూర్తిగా ఎండిపోయి రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని, ఎమ్మెల్యేలు, మంత్రులు రైతులను పరామర్శించిన పాపాన పోలేదని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ప్రభుత్వాన్ని విమర్శించారు. మండలంలోని వసంతాపూర్, సూర్యనాయక్ తండ, గంగిరేణిగూడెంలో శుక్రవారం పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి అధ్యక్షతన జరగగా ముఖ్య అతిథులుగా జెడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతితో కలిసి మాజీ ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ రామ్ శెట్టి లతా లక్ష్మారెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ కుసుమ శరత్, మారపల్లి నందం, గాజే రాజేందర్ పాల్గొన్నారు.

మహబూబాబాద్ పార్లమెంటులో విలక్షణ పోటీ



- ముగ్గురు ఎంపీలే..
- కాంగ్రెస్, బిఆర్ఎస్ మధ్యే పోటీ..
- కాషాయం కాకవికలం..

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

వరంగల్, మహబూబాబాద్ (ఎస్టీ) పార్లమెంటు నియోజకవర్గం నుండి తాజాగా పోటీ చేస్తున్న ముగ్గురు అభ్యర్థుల్లో ఒకరు సిట్టింగ్ ఎంపీకాగా, మరో ఇద్దరు అభ్యర్థులు గతంలో ఇదే నియోజకవర్గం నుండిఎంపీలుగా గెలిచిన అభ్యర్థులే కావడం గమనార్హం. 2009లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన పోరిక బలరాంనాయక్ ఇక్కడి నుండి ఎంపీగా గెలిచి కేంద్ర సహాయ మంత్రిగా పనిచేశారు. 2014లో బిఆర్ఎస్ నుండి పోటీ చేసిన ప్రొఫెసర్ అజ్మీరా సీతారాంనాయక్ ఎంపిగా ఎన్నికయ్యారు. ఇటీవల బిఆర్ఎస్‌ను వీడి బిజెపిలో చేరి అభ్యర్థిగా ఇప్పుడు బరిలో నిలిచారు. బిఆర్ఎస్ అభ్యర్థి మాలోత్ కవిత సిట్టింగ్ ఎంపి. 2019లో 1.40 లక్షల భారీ మెజార్టీతో విజయం సాధించింది. ముగ్గురు అభ్యర్థులు బంజార అభ్యర్థులే కావడం గమనార్హం. ఇదిలావుంటే ఈసారి ఈ నియోజకవర్గం పరిధిలోని 7 అ సెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పా ర్టీ అభ్యర్థులే ఎమ్మెల్యేలుగా వుండడం తో ఇక్కడ పోటీ కాంగ్రెస్, బిఆర్ఎస్ మధ్యనే వుండనుంది.

మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గంలో గత ఎన్నికలకు భిన్నమైన పరిస్థితినెలకొంది. గతంలోఈ పార్లమెంటు నియోజకవర్గంలో బిఆర్ఎస్ హవావుండగా, ఈ సారి కాంగ్రెస్ హ వా కొనసాగుతుంది. ఈ పార్లమెంటు నియోజకవర్గంలో 7 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 6 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థులే ఎమ్మెల్యేలుగా గెలిచారు. భద్రాచలం నియోజకవర్గంలో బిఆర్ఎస్‌కు చెందిన డాక్టర్ తెల్లం వెంకట్రావు విజయం సాధించారు. తాజాగా వెంకట్రావు సైతం కాంగ్రెస్‌లో చేరడంతో ఈపార్లమెంటు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో జోష్ నెలకొంది. తాజా అసెంబ్లీ ఎన్నికల్లో ఈ పార్ల మెంటు నియోజకవర్గంలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల్లోని ఓట్లను పరిశీలిస్తే కాంగ్రెస్ పార్టీకి భారీ మెజార్టీ వుంది. కాంగ్రెస్ పార్టీకి ఈ ఏడు నియోజకవర్గాల్లో 6 లక్షల 85 వేల 897 ఓట్లు రాగా, బిఆర్ఎస్‌కు 3లక్షల 87వేల 910 ఓట్లు వచ్చాయి. బిజెపికి 34 వేల 431 ఓట్లు వచ్చాయి. బిఆర్ఎస్ కంటే కాంగ్రెస్ పార్టీ 2 లక్షల 97 వేల 987 ఓట్లు భారీ ఆధిక్యతతో వుంది. గత పార్ల మెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి మాలోత్ కవిత, కాం గ్రెస్ అభ్యర్థి పోరిక బలరాంనాయక్‌పై 1 లక్షా 46 వేల 663 ఓట్ల మెజార్టీతో విజయం సాధించింది.

ఈ మెజార్టీ కంటే కూడా కాంగ్రెస్ ప్రస్తుతం 1 లక్షా 51 వేల 324 ఓట్ల ఆధిక్యత స్పష్టంగా వుంది. దీంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో జోష్ పెరిగింది.

ముగ్గురిలో ఇద్దరూ మాజీలు.. ఒక్కరు సిట్టింగ్

మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గంలో బరిలోకి దిగిన కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాంనాయక్, బిజెపి అభ్యర్థి అజ్మీరా సీతారాంనాయక్‌లు మాజీ ఎంపీలు కాగా, సిట్టింగ్ ఎంపి మాలోత్ కవిత బిఆర్ఎస్ అభ్యర్థిగా రంగంలో వున్నారు. ముగ్గురు బంజారా సామాజిక వర్గానికి చెందిన నేతలే కావడం మరోవిశేషం. వీరిలో కాంగ్రెస్, బిజెపి అభ్య ర్థు లు పోరికబలరాంనాయక్, అజ్మీరా సీతారాంనాయక్‌లు ములుగు నియోజకవర్గానికి చెందిన వారు కాగా, బిఆర్ఎస్ అభ్యర్థి ఎం.కవిత డోర్నకల్ నియోజకవర్గానికి చెందిన నేత.

ఓటమి ఒకవైపు... సమన్వయ లోపం మరోవైపు

బిఆర్ఎస్‌లో తాజా అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయామన్న నైరాశ్యం ఒకవైపు వుండగా, ఈ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో ముఖ్యంగా మహబూబాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో సమన్వయలోపం తీవ్రంగా వుంది. ఇక్కడ బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌కు, సిట్టింగ్ ఎంపి, బిఆర్ఎస్ అభ్యర్థి మాలోత్ కవితకు, ఎమ్మెల్సీ రవీందర్‌నాయక్‌ల మధ్య సయోధ్యకరువైంది. ఇటీవల పార్లమెంటు నియోజకవర్గ స్థాయి సమావే శంలోనే ఈ విభేదాలు మరోమారు బహిర్గతమయ్యాయి. దీంతో బీఆర్ఎస్ శ్రేణుల్లో నిరాశ, నిస్పృహలు వ్యక్తమవు తున్నాయి.

కాషాయం కాకవికలం..

దేశంలో మోదీ హవా వీస్తుందని పతాకస్థాయిలో ప్రచారం చేస్తున్న బిజెపి పరిస్థితి మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గంలో దయనీయంగా వుంది. తాజా అసెంబ్లీ ఎన్నికల్లో 7 అసెంబ్లీ నియోజకవర్గాల్లో బిజెపికి కేవలం 34 వేల 431 వేల ఓట్లు మాత్రమే వచ్చాయి. ఈ పార్లమెంటు నియోజకవర్గంలో ఏ నియోజకవర్గంలోనూ బిజెపి అభ్యర్థులు రెండోస్థానానికి చేరుకోలేకపోయారు. మహబూబాబాద్ లో 17 వేల 38, డోర్నకల్‌లో 1,817, ములుగులో 5,388, నర్సంపేటలో3,062,పినపాకలో2,627,ఇల్లందలో 2,568, భద్రాచలంలో 1,931 ఓట్లు మాత్రమే వచ్చాయి. మహబూబాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో మాత్రమే 17 వేల పైచిలుకు ఓట్లు వచ్చాయి. కాషాయ పార్టీ పరిస్థితి ఇలాగుంటే ప్రచారం మాత్రం సీటు గెలుచుకుంటున్నామన్న స్థాయిలో చేయడం చర్చనీయాంశంగా మారింది. ఏదేమైనా ఇక్కడి పోటీ కాంగ్రెస్,బిఆర్ఎస్‌ల మధ్య ముఖాముఖిగా వుండనుంది.

ప్రియుడు, అక్కతో కలిసి చోరీకి పాల్పడ్డ పనిమనిషి

- ముగ్గురు అరెస్ట్ : రూ.38 లక్షల ఆభరణాలు, కారు స్వాధీనం
- పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి



ప్రియుడు, అక్కతో కలిసి చోరీకి పాల్పడిన ముగ్గురు నిందితులను సుబేదారి పోలీసులు అరెస్ట్ చేసినట్లు వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝా తెలిపారు. శుక్రవారం కమిషనరేట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పోలీసు కమిషనర్ మాట్లాడుతూ అరెస్ట్ అయిన వారిలో హుజూర్‌నగర్ బిల్యానాయక్‌తండాకు చెందిన కత్తి కళ్యాణి, నెక్కొండ గొల్లపల్లి మూడుతండాకు చెందిన మూడు చంటి, నెల్లికుదురు అవుసలతండాకు చెందిన మౌర్య సునీతలున్నారని తెలిపారు. కత్తికళ్యాణి హన్మకొండ సంతోష్‌నగర్‌లో వుంటున్న డాక్టర్ కీసర విక్రమ్ రెడ్డి ఇంట్లో గత కొంత కాలంగా పనిమనిషిగా పనిచేసినట్లు వివరించారు. ఇదే సమయంలో ఇంట్లో పెద్దఎత్తున బంగారం ఆభరణాలు వున్నట్లు గుర్తించి ఆ ఆభరణాలను చోరీ చేసి జల్సాగా బతుకొచ్చని భావించిందని తెలిపారు. ఈ క్రమంలోనే తన ప్రియుడు మూడు చంటి, తన అక్క సునీతతో కలిసి నాలుగు దఫాలుగా ఇంట్లోని 650 గ్రాముల బంగారాన్ని చోరీ చేసింది. ఇందులో కొంత బంగారాన్ని అమ్మి ఒక కారును కొనుగోలు చేశారన్నారు. తన ఇంటిలో బంగారు ఆభరణాలు చోరీకి గురయ్యాయని గుర్తించాక ఇంటి యజమాని విక్రమ్‌రెడ్డి సుబేదారి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు తమవద్దనున్న ఆధునిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని దర్యాప్తు చేపట్టినిందితులను గుర్తించారు. ఈ క్రమంలో శుక్రవారం సుబేదారి ఇన్స్‌పెక్టర్ సత్యనారాయణరెడ్డి తన సిబ్బందితో కలిసి ఫారెస్ట్ కార్యాలయం వద్ద వాహన తనిఖీలు చేస్తుండగా అనుమానస్పదంగా వస్తున్న కారును పోలీసులు తనిఖీచేయగా కారులోవున్న నిందితులను పోలీసులు గుర్తించి అదుపులోకి తీసుకున్నారని పేర్కొన్నారు. వారి విచారించగా డాక్టర్ విక్రమ్‌రెడ్డి ఇంట్లో బంగారు ఆభరణాలను చోరీ చేసినట్లు అంగీకరించారు. ఈ చోరీకి పాల్పడిన నిందితులను గుర్తించడంలో ప్రతిభ కనపరిచిన సెంట్రల్ జోన్ డిసిపి అబ్దుల్ బారి, హన్మకొండ ఏసిపి దేవేందర్‌రెడ్డి, సుబేదారి ఇన్స్‌పెక్టర్ సత్యనారాయణరెడ్డి, ఎస్ఐలు రాజయ్య, పర్వీన్, కానిస్టేబుళ్లు సత్యనారాయణ, అలీ, ప్రభాకర్‌తోపాటు పోలీసు సిబ్బందిని పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అభినందించారు. ఈ సమావేశంలో సెంట్రల్ డిసిపి అబ్దుల్ బారి, హన్మకొండ ఏసిపి దేవేందర్‌రెడ్డి, సుబేదారి ఇన్స్‌పెక్టర్ సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు పటిష్ట చర్యలు

ఎన్నికల పరిశీలకులు బండారి స్వాగత్ రణ్వీర్ చంద్



నవతెలంగాణ-వరంగల్

లోక్‌సభ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా నిర్వహించేందుకు పటిష్టచర్యలు తీసుకోవాలని వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ సాధారణ ఎన్నికల పరిశీలకులు స్వాగత్ రణ్వీర్ చంద్ పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం వరంగల్ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో వరంగల్ పార్ల మెంట్ నియోజకవర్గ పరిధిలోని కలెక్టర్లు, ఎస్పీలతో పాటు ఏఆర్వోలు, డీసీపీలు, ఏసీపీలతో పోలింగ్ కేంద్రాలు, భద్రతా, పోస్టల్ బ్యాలెట్, ఫెసిలిటేషన్ సెంటర్లు, ఇప్పటి వరకు నమోదైన కేసులు, ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టీ వివరాలు, తదితర ఎన్నికలకు సంబంధించిన అంశాలపై సమీక్షించారు. భూపాలపల్లి ఎస్పీ కిరణ్‌ఖరే, ఏఆర్ఓలు డాక్టర్ అశ్విని తానాజీవాకడే, కే.శ్రీనివాస్, డిఎస్.వెంకన్న, రోహిత్‌సింగ్, నారాయణ, వెంకటయ్య, మంగీలాల్, సీదం దత్తు, రాధిక గుప్తా, వై వి గణేష్, ఉప ఎన్నికల అధికారులు పీయూష్ కుమార్, సంధ్యారాణి, రాధిక గుప్తా, కే వెంకటేశ్వర్లు, జిల్లా ఎన్నికల పోలీస్ నోడల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జనరల్ అబ్జర్వర్ భండారి స్వాగ త్ రన్వీర్ చంద్ మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేయా లని సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద సదుపా యాలను కల్పించాలన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలవద్ద పటిష్ట ఏర్పాట్లు చేయాలన్నారు. ఎక్కడ కూడా పొరపాట్లు జరగకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా. ఆర్ ఓ ప్రావీణ్య వరంగల్ పార్లమెంట్ పరిధిలోని 7 అసెంబ్లీ సెగ్మెంట్లలో సిద్ధం చేసిన పటిష్ట ప్రణాళికను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా ఆర్ఓ ప్రావీణ్య మాట్లాడుతూ పాలకుర్తి, స్టేషన్ ఘన్పూర్, వరంగల్ పశ్చిమ, పరకాల, వరంగల్ తూర్పు, వర్ధన్నపేట, భూపాలప ల్లి అసంబ్లీ సెగ్మెంట్లలోని 1908 పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సిబ్బంది, ఈవీఎంల మొదటి రాండ మైజాషన్, రెవెన్యూ జిల్లాల వారిగా పోలింగ్ సిబ్బంది 2వ రాండమైజాషన్ పూర్తయిందని అన్నారు. గుర్తించిన 247 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో లైవ్ వెబ్ కాస్టింగ్ తో పాటు అధిక పోలీస్ బలగాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 21 ఎఫ్ఎస్టీ, 21 ఎస్ఎస్టి, 11 వి ఎస్టి, 7 అకౌంటింగ్ బందాలను షిఫ్టుల వారిగా నిత్యం గట్టి నిఘా ఉంచుతూ ఎంసిసి పక్కాగా అమలు చేస్తూ ఎలాంటి ధన, వస్తూ రవాణా జరుగకుండా చర్యలు తీసుకొంటు ఇప్పటికే రూ.5 కోట్ల 29 లక్షల 51 వేల 587లు సీజ్ చేశామని అన్నారు. జిల్లా కలెక్టరేట్ లో సమీకత ఎన్ని కల కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి 1950 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా 167, సి విజిల్ ద్వారా 32, సోషల్ మీడియా ద్వారా ఎన్నికలకు సంబంధించిన వచ్చి న ఫిర్యాదులను పరిష్కరించామని ఆర్ఓ తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘ నపై 355, ఎఫ్ఐఆర్ లు నమోదు చేసినట్లు తెలి పారు. సువిధ ద్వారా 388 అనుమతులు మంజూ రు చేశామని, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను ప్రణాళిక బద్ధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ సమన్వయంతో ఎన్ని కలను ప్రశాంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తా మన్నారు. ఎన్నికలు పారదర్శకంగా ప్రశాంత వాతా వరణంలో నిర్వహించడానికి తీసుకుంటున్న చర్యలు, సమస్యాత్మక ప్రాంతాల్లో చేపడుతున్న చర్యలు, ఎన్‌ఫోర్స్‌మెంట్ వర్క్, జిల్లా భౌగోళిక పరిస్థితుల గురించి వివరించారు.ఈ సందర్భంగా ఎన్నికల పోలీస్ అబ్జర్వర్ నవీ న్ సైనీ మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల మాదిరిగానే పార్లమెంట్ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించా లన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రతా ఏర్పాట్లు ఉండాలన్నారు. అనంతరం వ్యయ పరిశీలకులు దిలీబన్, థిరజ్ సింగా మాట్లా డుతూ పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమ త్తంగా ఉండి సాంకేతిక నైపుణ్యన్నీ ఉపయోగించు కొని పనిచేయాలని, ఎన్నికలు ప్రశాంత, స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రజలు అందరు తమ ఓటుహక్కును ఉపయోగించుకొనే విధంగా వారికి అవసరమైన చర్యలను తీసుకోవాలని సూచించా రు. నిబంధనల మేరకు అభ్యర్థుల ప్రతి పైసా లెక్కించాలని అన్నారు. ఈ సమా వేశంలో కలెక్టర్ సిక్తా పట్నాయక్, డిసిపిలు ఎం ఏ బారి, రవీందర్, సీతారాం పాల్గొన్నారు.

దోపిడీదారులుగా మారిన పాలక ప్రభుత్వాలు



- రైతు సంఘాలు సంఘటితంగా ఉద్యమించాలి
- మనుధర్మ శాస్త్ర ప్రకారమే విద్యా విధానం
- హైకోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ చంద్రకుమార్

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఒకప్పుడు వ్యాపారులే దోపిడీదారులుగా ఉండేవారని కానీ ఇప్పుడు పాలకులే దోపిడీదారులుగా మారారని హైకోర్టు రిటైర్డ్‌జడ్జి జస్టిస్ చంద్రకుమార్ అన్నారు. శుక్రవారం నగరంలోని లేబర్ కాలనీ చింతల్ బ్రిడ్జి సమీపంలోని అల్పాహారం కన్వెన్షన్ హాల్‌లో తెలంగాణ రైతు సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు సోమిడి శ్రీనివాస్ అధ్యక్షతన 'మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలి, రైతాంగాన్ని సంక్షోభం నుండి కాపాడాలి' అనే అంశంపై సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హైకోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ చంద్రకుమార్, ప్రొఫెసర్ కూరపాటి వెంకట నారాయణ, ప్రొఫెసర్ మరింగంటి యాదగిరాచార్యులుపాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు పండించిన పంటకు మద్దతు ఇవ్వకపోగా రైతులను దోపిడీ చేసే వారికే ప్రభుత్వాలు వత్తాసు పలుకుతున్నాయన్నారు. హిందువులకు న్యాయం చేస్తామన్న మోడీ ప్రభుత్వం రైతులలో 90శాతం మంది హిందువులే ఉన్నారని గుర్తు చేశారు. లిక్కర్ స్కామ్ లో నిందితులుగా ఉన్న శరత్‌చంద్రారెడ్డి, మాగంటి తదితర వ్యాపారులు బిజెపికి కోట్లాది రూపాయల నిధులు చందాగా ఇవ్వడంతో బయట స్వేచ్ఛగా తిరుగుతున్నారన్నారు. రైతు సంఘాలు సంఘటితంగా ఉద్యమిస్తేనే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. గతంలో పార్లమెంటులో పుచ్చలపల్లి సుందరయ్య, భీమ్‌రెడ్డి, లాంటి కమ్యూనిస్టు నాయకులు రైతుల సమస్యలపై పార్లమెంటులో ప్రశ్నించే వారిని కానీ ఇప్పుడు వేలకోట్లు ఉన్న పెట్టుబడిదారులే ప్రభుత్వాలను నడుపుతున్నారని ప్రభుత్వ నిర్ణయాలను నిర్దేశిస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లో రైతుల ఎజెండేనే ఎన్నికల ఏజెండాగా ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. గతంలో మనుధర్మ శాస్త్ర ప్రకారం ఉన్నత వర్గాల పిల్లలు విద్యను అభ్యసించేవారని, ఇప్పుడు బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాల వల్ల డబ్బు ఉన్న వారి పిల్లలే ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారన్నారు. ఈ సదస్సులో రైతు సంఘాల నాయకులు వీరస్వామి, గడ్డం సదానందం, రాచర్ల బాలరాజు, వల్లందాస్ కుమార్, ఓదెల రాజయ్య, సోమ రామ్మూర్తి, అయిత నగేష్, ఊరటి హంసల్ రెడ్డి, సిరుల రవీందర్, మోహన్ రావు, బుచ్చిరెడ్డి, అంబయ్య, దామోదర్‌రెడ్డి, రవీందర్‌లు పాల్గొన్నారు.

బీజేపీకి ఓటు వేయవద్దు

నవతెలంగాణ-పర్వతగిరి



దేశంలో బిజెపి పార్టీ కుల, మతాల మధ్య చిచ్చుపెడుతూ ఓట్లు దండుకునే పద్ధతి అవలంభిస్తుందని యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కందికట్లఅనిల్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్లూరి దిలీప్‌గౌడ్ మండిపడ్డారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన యూత్ కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడుతూ నిత్యవసర సరుకుల ధరలు పెంచి పేద ప్రజల నడ్డి విరుస్తున్న బిజెపి పార్టీకి ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పవన్, నరేష్, నీరటి ప్రశాంత్, దేవ, పిట్టల లోకేష్, రాము, గణేష్, పద్వి, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

చిరు వ్యాపారాలతోనే ఆర్థికాభివృద్ధి

పర్వతగిరి : చిరు వ్యాపారాలతోనే ఆర్థికాభివద్ధి చేకూరుతుందని బీ ఆర్ ఎస్ మం డల నాయకుడు చింతపట్ల సోమేశ్వర్ రావు అన్నారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కాంప్లెక్స్ లో లలిత సెలూన్ షాప్ శుక్రవారం ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి మాడుగుల రాజు, యువనాయకులు రంజిత్, మాడుగుల అఖిల్, నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు గోల్లపెల్లి నరేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

సాగు, తాగునీటి వనరులపై అధికారులు శ్రద్ధ వహించాలి : ఎంపీపీ

నవతెలంగాణ-ఆత్మకూర్

సాగునీటి వనరుల పైన సంబంధిత అధికారులు వధా కాకుండా శ్రద్ధ వహించాలని ఎంపీపీ మార్క సుమలత రజనీకర్ గౌడ్ అన్నారు. శుక్రవారం ఆత్మకూరు మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ సుమలత రజనీకర్ మాట్లాడుతూ గ్రామాల్లో తాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉందని మంచినీటి సరఫరా అంతరాయం కలగకుండా నీటి వనరులను అన్వేషించి ప్రజలకు తాగునీరు అందించాలని ఆమె అధికారులకు సూచించారు. సమావేశంలో పలువురు ఎంపీటీసీలు చెరువులు కుంటల్లో మోటార్లు బిగించి కొంతమంది రైతులు సాగునీటి దోపిడికి పాల్పడుతున్నారని సభ దష్టికి తీసుకువచ్చారు. ఐబి అధికారుల పర్యవేక్షణ కరువైందని మండిపడ్డారు. దీంతో ఎంపీపీ కలగజేసుకొని తూములు తెరిచి, కటాక్షపూర్ చెరువు లో వందల మోటార్లు బిగించి అక్రమంగా సాగు నీటి చోరీకి పాల్పడుతున్న వారి పైన పోలీసులకు ఫిర్యాదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె అన్నారు. నీరుకుళ్ళ ఎంపీటీసీ అరుణ్ గాంధీ కరెంటు సమీక్ష పైన కలుగజేసుకొని మాట్లాడుతూ వ్యవసాయ బావుల లైనులకు గృహాలకు కనెక్షన్ ఇవ్వడం వల్ల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని సభ దష్టికి తీసుకువచ్చారు. దీంతో ఏఈ రవికుమార్ అలాంటి వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. నీరు కుళ్ళ క్రాస్ రోడ్ వద్ద కరెంట్ ఇబ్బందులను ఏఈ దష్టికి తీసుకురా గా నేషనల్ హైవే అధికారులు విద్యుత్ సంస్థకు బకాయి చెల్లించాలని వివరించారు. ఎంఈఓ రమాదేవి విద్య ప్రమాణాలపై నివేదిక చదువుతుండగా పాఠశాలలో మౌలిక సదుపాయాల పైన ఎంఈఓ తో మాట్లాడేందుకు ప్రయత్నిస్తే ఫోన్ ఎత్తడం లేదని పలువురు సమావేశంలో మండిపడ్డారు. ఉపాధి హామీ పనుల్లో పనిచేస్తున్న కూలీలకు ఓ ఆర్ఎస్, చలువ పందిళ్ల ఏర్పాటు చేసి తగిన వసతులు కల్పించాలని ఎంపీపీ ఏపీవోను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కక్కెర్ల రాధికరాజు, మండల ప్రత్యేక అధికారి రాజేందర్, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, తహసీల్దార్ జగన్మోహన్ రెడ్డి, పిఆర్ ఏఈ భాను కుమార్, ఎంపీఓ చేతన్ కుమార్ రెడ్డి, ట్రాన్స్ కో ఏ ఈ రవికుమార్, డిప్యూటీ తాసీల్దార్ సంగీత, ఆర్ఐ రవీందర్రావు ఆయా గ్రామాల కార్యదర్శులు స్పెషల్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.



భూమి పూజకే పరిమితమయిన బస్టాండ్ నిర్మాణం

- నిలువనీడలేని పీచర క్రాస్ రోడ్డు

నవతెలంగాణ-వేలేరు



ప్రయాణీకుల సౌకర్యార్థం బస్టాండ్‌నిర్మాణానికి పూజలు చేసి మూడేళ్లు గడిచినా అడుగుకూడా ముందుకు పడకపోవడంపట్ల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని పీచర, వేలేరు, షోడశపల్లి గ్రామాలకు వెళ్లే రహదారుల కూడలి, నాలుగు మండ లాలు వేలేరు, ధర్మసాగర్, భీమదేవరపల్లి, జనగామ జిల్లా చిల్పూర్ మండ లాలను కలిపే పీచరక్రాస్ వద్ద ప్రయాణికుల సౌకర్యార్థం నిర్మించే బస్టాండ్ నిర్మాణానికి నాటి ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య 2021 అక్టోబర్ 17న భూమిపూజ చేసి ఏళ్లు గడుస్తున్నా నిర్మాణం చేపట్టక భూమిపూజకే పరిమితమైంది. అసలే ఎండాకాలం తీవ్రఎండల నేపథ్యంలో నీడలేకపోవ డంతో ప్రయాణికులెవరు అక్కడ ఉండలేని పరిస్థితి. భూమిపూజ సమయంలో రాజయ్య పీచరకు చెందిన రఘునాయకుల మాధవరెడ్డి జ్ఞాపకార్థం అతని కుమారులు పీచర ఉపసర్పంచ్ రఘునాయ కుల శ్రీధర్‌రెడ్డి, శ్రీకాంత్ రెడ్డిలు బస్టాండ్ నిర్మాణానికి రూ.2.5లక్షల విరాళంతోపాటు ఎమ్మెల్యే నిధులనుండి రూ.5 లక్షలు మొత్తం రూ.7.5 లక్షలతో బస్టాండ్ నిర్మాణం జరుగుతుందని చెప్పినా నేటికీ కార్యరూపం దాల్చలేదని ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు చొరవతీసుకుని పీచర క్రాస్ వద్ద బస్ స్టాండ్ నిర్మాణం చేయాలని పలువురు ప్రజలు కోరుతున్నారు.

తీన్మార్ మల్లన్నను కలిసిన మాజీ కార్పొరేటర్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి చింతపండు నవీన్ కుమార్ ను గ్రేటర్ వరంగల్ పరిధి 57వ డివిజన్ మాజీ కార్పొరేటర్ జక్కుల వెంకటేశ్వర్లు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. తీన్మార్ మల్లన్న హనుమకొండకు విచ్చేసిన సందర్భంగా కలిసిన అనంతరం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తీన్మార్ మల్లన్న సేవలను గుర్తించి ఖమ్మం వరంగల్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు.

బాధిత కుటుంబానికి అమ్మ ఫౌండేషన్ చేయూత

నవతెలంగాణ-శాయంపేట



మండలంలోని పెద్దకోడెపా కకు చెందిన వంగాల బ్రహ్మచారి ఇటీవల మరణించాడు. బాధిత కుటుంబాన్ని శుక్రవారం అమ్మ ఫౌండేషన్ చైర్మన్, సామాజిక సేవకుడు అమ్మ అశోక్ సందర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. బ్రహ్మచారి తల్లి కౌసల్యకు రూ.3 వేల నగదు ఆర్థిక సహాయం అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నాడు. ఆయన వెంట చిట్టి రమేష్, నాగెల్లి సురేష్, మిడిదొడ్డి తిరుపతి, రాపర్తి నవీన్, బైరి ప్రసాద్ రెడ్డి, సొల్లేటి సతీష్, బజ్జురి రాకేష్ పాల్గొన్నారు.

మే 15 వరకు ఫీజు గడువు పొడగింపు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కాకతీయ విశ్వవిద్యాలయ దూర విద్య డిగ్రీ రెండవ, మూడవ విద్యా సంవత్సరం కోర్స్ ఫీజుల చెల్లింపు గడువును మే 15 వ తేది వరకు పొడగిస్తున్నట్లు సంచాలకులు ఆచార్య వి.రామచంద్రం పేర్కొన్నారు. వివరాలను వెబ్ సైట్ లో కుడా చూడవచ్చునని పేర్కొన్నారు. మరిన్ని వివరాల కోసం 0870-2461480, 2461490 లలో సంప్రదించవచ్చు అని అ నోటీసు లో పేర్కొన్నారు. ఎస్‌డీఎల్‌సీఈ డిగ్రీ మొదటి, రెండవ మూడవ సంవత్సరం వార్షిక పరిక్షల ఫీజులను చెల్లించే గడువు ఎటువంటి అపరాధ రుసుము లేకుండా మే నెల 15వ తేది వరకు చెల్లించాలన్నారు. మొత్తం పేపర్ లకు రూ.600లు, రెండు పేపర్ల వరకు రూ.500లు, ఇంప్రూమెంట్ కొరకు ఒక్కొక్క పేపర్ కొరకు రూ.300లు చెల్లించాలని ఈ అవకాశాన్ని బ్యాక్ లాగ్ విద్యార్థులు కుడా ఉపయోగించుకోవాలని కోరారు.

కడియం కావ్యను గెలిపించాలి : సీపీఎం

నవతెలంగాణ-ఐనవోలు/హనుమకొండ



మతతత్వ బిజెపిని, అవినీతి బీఆర్ ఎస్‌లను ఓడించి ఇండియా కూటమి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్యను గెలిపించాలని కోరుతూ ఈనెల 30న హంటర్ రోడ్‌లోని డీ కన్వెన్షన్‌హాల్‌లో వరంగల్ పార్లమెంటుస్థాయి విస్తృత సమావేశం ఉదయం 10 గంటలకు జరుగుతుంది దీనికి సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్‌రావు, వరంగల్ పార్లమెంటు అభ్యర్థి కడియం కావ్య హాజరవుతున్నారని సీపీఎం ఐనవోలు మండల కార్యదర్శి కాడబోయిన లింగయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్రంలోని అధికారులకు వచ్చిన బిజెపి ప్రభుత్వం ముందుకు సాగుతూ ముస్లిం, మైనార్టీల, క్రిస్టియన్స్ పైన దళితు పేదల పైన హత్యలు హత్యాచారాలు చేస్తూ దేశంలోని ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ పాలన సాగిస్తుందన్నారు. కాజీపేట లోని రైల్వే కోచ్ ఫ్యాక్టరీ వ్యాగన్ పరిశ్రమను ఏర్పాటు చేస్తే అనేకమంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు ఉండేవి అలా చేయకుండా ఈ పరిశ్రమను గుజరాత్‌కు తీసుకపోయారని అలాంటి వారికి వరంగల్ జిల్లాలో ఓట్లు అడిగే బీజేపీకి హక్కు లేదని అన్నారు.

గతంలో బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ భూములను కబ్జా చేస్తూ భూ బకాసురుడుగా మారారని ఇలాంటివారు ప్రజలకు ఎలా న్యాయంచేస్తారని ప్రశ్నించారు. గతంలో ప్రజా ప్రతినిధులు ఐనవోలు మండలాన్ని అభివృద్ధి చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించారు కనీసం ప్రభుత్వ కార్యాలయాలైన పోలీస్‌స్టేషన్, తహశీల్దార్, ఎంపీడీవో, ఎంఈఓ కార్యాలయాలు నిర్మించడంలో విఫలమయ్యారని తీవ్రస్థాయిలో మండిపడ్డారు బిజెపి.టిఆర్ఎస్ లను ఓడించి ఇండియాకూటమి అభ్యర్థి అయిన కడియం కావ్యను అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

రోడ్డు ప్రమాదంలో జవాన్ మృతి

నవతెలంగాణ-వరంగల్



రోడ్డు ప్రమాదంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ జవాన్ కొమ్ము దేవయ్య మృతి చెందారు. కాజీపేట మెయిన్ రోడ్‌లో కొమ్ము దేవయ్య శుక్రవారం విధులు నిర్వహిస్తుండగా ఉదయం 4.30 గంటలకు మృతి చెందారని సమీప బంధువు తెలిపారు. ఎంజీఎం హాస్పిటల్ ఉన్న పార్థివదేహాన్ని సీఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, సూపర్వైజర్స్ సాంబయ్య, నరేందర్, భాస్కర్, జన్ను ప్రకాష్, ఓరుగంటి జీవన్, పుల్ల రమేష్, రఘు, మహేష్ తదితర జవాన్లు సందర్శించినారు. వారి కుటుంబా నికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీని ఓడించండి

- సీఐటీయూ రాష్ట్ర నాయకులు జీ.తిరుపతయ్య



నవతెలంగాణ-హన్మకొండ

రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో గత పది సంవత్సరాలుగా కార్మిక, రైతు వ్యతిరేక వ్యతిరేక విధానాలతో పరిపాలిస్తున్న బిజెపిని ఓడించాలని సిఐటియు రాష్ట్ర నాయకులు జీ తిరుపతయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం హనుమకొండ సుందరయ్య భవనం లో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొట్ల చక్రపాణి అధ్యక్షతన 'పార్లమెంటు ఎన్నికలు-కార్మిక వర్గ కర్తవ్యం' అనే అంశంపై సిఐటియు హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిఐటియు రాష్ట్రనాయకులు జి.తిరుపతయ్య మాట్లాడుతూ కార్మిక వర్గంపై బీజేపీ 10 సంవత్సరాలుగా యుద్ధం చేస్తున్నదని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు కార్మిక వ్యతిరేక, మతోన్మాద బీజేపీని ఓడించాలని, వామపక్ష,లౌకిక శక్తులను బలపర్చాలని, ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. కనీస వేతనం అక్రాయుడు కమిటీ తీర్మానం ప్రకారం రూ.26,000 చెల్లిస్తే తప్ప సగటు కార్మికుడు బ్రతకలేడని ఎన్నిసార్లు కేంద్ర ప్రభుత్వానికి మొరపెట్టుకున్న వేతనాలు పెంచలేదని కానీ ఫ్లోర్ లెవెల్ మినిమం వేజ్ రోజుకు రూ.178లు బిజెపి నిర్వహించడం దారుణం అని అన్నారు. బిజెపి ప్రభుత్వం దేశంలోని కార్పొరేట్ల ప్రయోజనాల కోసం 29 కార్మిక చట్టాలను సవరించి, నాలుగు లేబర్ కోడ్ లుగా తెచ్చిందని ఈ కోడ్ ల వల్ల కార్మికులు సంఘాలు పెట్టుకునే హక్కు కోల్పోతారని అన్నారు. సమ్మె హక్కు కాలరాయబడిందని గతంలో ఉన్న 8 గంటల పని దినాన్ని 12 గంటలకు మార్చారని అలాగే కోట్లాదిమంది అసంఘటితరంగా పోరాడి కార్మికులకు వర్తించే ఈపీఎఫ్ పెన్షన్ నెలకు పదివేలు పెంచాలని బిజెపికి మనసొప్పడం లేదని ప్రభుత్వ ఉద్యోగులకు కొత్త పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ పునరుద్ధరించడానికి అంగీకరించడం లేదని స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించడం లేదని 2022 విద్యుత్ సవరణ చట్టాన్ని తెచ్చి ప్రభుత్వం తన బాధ్యత నుండి తప్పుకొని కార్పొరేట్ విద్యుత్ కంపెనీలకు వేల కోట్ల లాభాలు కట్టబెట్టేందుకు తెగబడిందని. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణకు బాటలు వేసిందని అన్నారు. గడచిన పదేళ్లలో 1,30,000 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని 2017 లో మోడీ పార్లమెంటు సాక్షిగా కనీసం మద్దతు హామీ ఇచ్చి. దాని అమలు చేయడం మరిచాలని ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానన్న హామీ ఉలక్కి అయిందని వివిధ శాఖల్లో 30 లక్షల ఉద్యోగ ఖాళీలు ఉన్నాయని కొత్తగా ఉద్యోగ భర్తీ లేదని దాని ఫలితంగా దేశంలో 90శాతం నిరుద్యోగం పెరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.

100 రోజుల్లో ధరలు తగ్గిస్తానని, పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్, నిత్యవసర వస్తువుల చార్జీలు విపరీతంగా పెంచారని నల్లధనాన్ని వెనక్కి తెచ్చి పేదల బ్యాంక్ అకౌంట్లో 15 లక్షలు డిపాజిట్ చేస్తానన్న వాగ్దానం మరిచిపోయిందని అన్నారు. దేశంలో మతక ల్లోలను సష్టించి ముస్లింలు హిందువుల మధ్య ఘర్షణలు పెంచుతున్నదని ఎలక్షన్ బాండ్స్ 16 వేల కోట్ల రూపాయలు వస్తే అందులో 8262 కోట్ల రూపాయలు కేవలం బిజెపి ఖాతాలో పడిందని. రాజ్యాంగ సంస్థలను దుర్వినియోగం చేస్తున్నదని బిజెపి కార్మిక ప్రజావ్యతిరేక విధానాలపై ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష పార్టీలను ప్రజాసంఘాలను నిర్బంధిస్తు ప్రశ్నించే వారిపై ఉపలాంటి క్రూరమైన చట్టాలను ప్రయోగించి అణచి వేస్తున్నారని అన్నారు. ఈడి ,సిబిఐ, ఈసి,ఐటి ఉంటి చట్టబద్ధ సంస్థలను తన రాజకీయ ప్రత్యర్థులను దెబ్బతీసేందుకు దుర్వినియోగ పరుస్తున్న బీజేపీని చిత్తుచిత్తుగా ఓడించాలని, వామపక్ష, లౌకిక శక్తులను గెలిపించాలని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీకి ఓట్ల శాతం పెరిగిన, సీట్లు పెరిగిన ప్రమాదమే అన్నారు. బిజెపి గెలవడం అంటే రాబోయే కాలంలో కార్మికులకు సంఘాలు ఉండవని సమ్మె హక్కు ఉండదని పోరాడే హక్కు కూడా ఉండదని కనీస వేతనాలు ఉండవని గతంలో ఉన్న జీతాలు తగ్గిస్తారని ధరలు పెంచుతూ పెట్టుబడిదారులకు లాభాలు వచ్చే విధంగా ప్రయత్నం చేస్తారని కార్మికులకు, రైతు, కూలీలకు బారాలు పెంచుతారని. కాబట్టి బిజెపికి ఓటు వేసే వాళ్లను ఆపాలని ఇండియా కూటమికి వామపక్ష శక్తులకు ఓట్లు వేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు టి.ఉప్పలయ్య, నాయకులు పుల్ల అశోక్, యాకయ్య ,ఎల్లయ్య, ప్రభాకర్ శ్ విజేందర్, చిరంజీవి, రామచందర్ సారయ్య, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

అసిఫాబాద్ టూ వరంగల్ ...

డిప్యూటేషన్ పేరుతో టైంపాస్ ఉద్యోగి

- లేని పోస్టులో వ్యవసాయాధికారి ఉద్యోగం
- ఏజెన్సీ జిల్లా నుంచి డిప్యూటేషన్‌పై వచ్చి ఎంజాయ్



నవతెలంగాణ-హసన్‌పర్తి

వడ్డించే వాడు మనవాడైతే బంతిలో ఎక్కడ కూర్చుంటే ఏంది..? అనే సామెతలా ఉంది వ్యవసాయ శాఖ అధికారుల పనితీరు. పని ఉన్నచోట అధికారులుండరు. అసలే పనిలేని చోట ఏండ్ల తరబడి ఉద్యోగం చేస్తున్న వ్యవసాయాధికారి భాగోతం ఇది. కేవలం రిజిస్టర్‌లో మాత్రమే సంతకాలతో పని చేస్తున్న వైనం విస్మయం కలిగిస్తోంది. వారం పది రోజులకొకసారి సంతకాలు పెడితే చాలు పూర్తి స్థాయిలో ఉద్యోగంలో విధులు నిర్వర్తించినట్లే. హన్మకొండ జిల్లా కేంద్రానికి చెందిన ఓ ఉద్యోగి వ్యవసాయ శాఖలో ఏడిఏ పదవిపొంది నాలుగేళ్ల క్రితం అసిఫాబాద్‌కు బదిలీపై వెళ్లారు. గతంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో వ్యవసాయ శాఖతో పాటు అనుబంధ శాఖలలో కూడా పనిచేసిన ఆ అధికారి ప్రతిచోట వివాదస్పదుడిగా పేరు తెచ్చుకున్నట్లు ఆరోపణలున్నాయన్నారు. దీంతో వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు సైతం సదరు అధికారి జోలికి వెళ్లాలన్నా జంకుతున్నట్లు విమర్శలున్నాయి.

అసిఫాబాద్ జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయంలో సహాయ సంచా లకులు (ఏడిఏ)గా పనిచేస్తున్న ఆ ఉద్యోగి 2020 సంవత్సరంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ అధికారుల మద్దతుతో వరంగల్ జిల్లా రైతు శిక్షణా కేంద్రం ఏడిఏగా డిప్యూటేషన్‌పై బదిలీపై వచ్చినట్లు సమాచారం. అసలు విషయం ఏమిటంటే ఈ కేంద్రంలో ఏడిఏ పోస్టు ఖాళీగా లేద లేని పోస్టులో నాలుగేండ్ల పాటు డిప్యూటేషన్‌పై కొనసాగుతున్నట్లు ప్రచారం. ప్రస్తుతం ఆ రైతు శిక్షణ కేంద్రం కూడా పనిచేయడం లేదని పలువురు రైతులు చెబుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రైతు శిక్షణా కేం ద్రాలకు నిధులు లేక 8 ఏండ్ల నుంచి రైతులకు శిక్షణలు కూ డా ఇవ్వడం లేదని తెలిసింది.

పనిలేని కార్యాలయంలో ఉద్యోగం ఏలా..?

వరంగల్ రైతు శిక్షణా కేంద్రంలో అధికారులు ఉద్యోగులకు పనిలేకపోవడంతో హన్మకొండ జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయానికి డిప్యూటేషన్‌పై పంపించినట్లు తెలిసింది. ఇక్కడ పనిచేస్తున్న డీఏఓతో పాటు ఏఓలు, క్లర్కులు, అటెండర్లు మొత్తం జిల్లా కార్యాలయంలో పని చేస్తుండగా మరో ఇద్దరు ఏవోలను వ్యవసాయ శాఖ ల్యాబ్‌లలోకి పంపించినట్లు తెలిసింది. అయితే రైతు శిక్షణ కార్యాలయాన్ని పర్యవేక్షించేందుకు ఒక్కఏడీఏను మాత్రం నియమించినట్లు తెలిసింది. ప్రస్తుతం ఆమెకు కూడా ఏమి పనిలేకపోవడంతో హన్మకొండలోని వరంగల్ జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయంలో అవసరం మేరకు విధులను నిర్వహిస్తున్నట్లు తెలిసింది. ఇప్పుడు అక్కడ ఒక రైతు శిక్షణ కేంద్రం మాత్రమే మిగిలినట్లు అన్నదాతలు పేర్కొంటున్నారు. ఇలాంటి కార్యాలయానికి నాలుగేండ్ల క్రితం తన పలుకుబడితో అసిఫాబాద్ జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయం నుంచి వరంగల్ రైతు శిక్షణా కేంద్రానికి బదిలిపై వచ్చినట్లు ఆరోపణలున్నాయి. ఇంకేముంది ఆ ఉద్యోగి తీరిక ఉన్నప్పుడు కార్యాలయానికి వెళ్లి రిజిస్టర్ లో సంతకం పెట్టుకోవడమే పనిగా మారినట్లు పలువురు చర్చించుకుంటున్నారు. సదరు అధికారి వరంగల్ నగరంలోనే తిరుగుతూ వివిధ భూదందాలో తదితర దందాలో భాగస్వామిగా ఉంటున్నట్లు ఆరోపణలున్నాయి. అతని పలుకుబడికి భయపడి జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు సైతం ఏమి అనలేక వదిలేస్తున్నట్లు పలువురు చర్చించుకుంటున్నారు. అంతేకాక ప్రతీరోజు విధులకు హాజరవుతున్నట్లు రిజిస్ట్రర్‌లో ఉన్న సంతకాల ఆధారంగా నివేదికను మాత్రం ప్రతి నెల వరంగల్ జిల్లా వ్యవసాయ శాఖ కార్యాలయం నుంచి అసిఫాబాద్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారికి పంపిస్తూ వేతనాలు పొందుతున్నట్లు తెలిసింది. డిప్యూటేషన్‌పై వచ్చిన సదరు ఏడీఏ స్థాయి ఉద్యోగి గత నాలుగేండ్ల నుంచి ఎలాంటి విధులంటూ లేకుండానే నెలవారిగా వేతనం మాత్రం తీసుకుంటున్నట్లు ఆరోపణలున్నాయి.

కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంలో డిప్యూటేషన్‌ను రద్దు చేసి ఉద్యోగులు, అధికారులను తన మాతృ స్థానాలకు పంపించారు. అయితే ప్రస్తుతం హనుమకొండలో పనిచేస్తున్న సదరు ఏడీఏను అసిఫాబాద్‌కు మాత్రం పంపించలేక పోయారన్న విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి.

ప్రైవేట్ విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్



నవతెలంగాణ-హన్మకొండ

హనుమకొండ నగరంలో ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించకుండా సమ్మర్ క్లాసులు నడుపుతున్న ప్రైవేట్ కార్పొరేటు విద్యాసంస్థలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, భారత విద్యార్థి ఫెడరేషన్, ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ డిమాండ్ చేశారు. శుక్రవారం హనుమకొండ రాంనగర్ లోని ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంద శ్రీకాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యాసంస్థలకు ప్రభుత్వం సెలవులు ప్రకటించినప్పటికీ వివిధ కోచింగ్ ల పేరుతో సమ్మర్ క్లాసులు నిర్వహిస్తూ విద్యార్థుల దగ్గర లక్షల వేల రూపాయలు ఫీజుల రూపంలో అక్రమంగా వసూలు చేస్తున్నారన్నారు. నగరంలో ఇంత జరుగుతున్న జిల్లాలో ఉన్న విద్యాశాఖ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరించడం చాలా సిగ్గుచేటు అన్నారు కొన్ని విద్య సంస్థలు బహిరంగంగా నడిపిస్తున్న కూడా ప్రభుత్వం గానీ విద్యశాఖ అధికారులు గానీ ఎందుకు చర్యలు తీసుకోలేక పోతున్నారని ప్రశ్నించారు. ఇప్పటికైనా తక్షణమే విద్యాశాఖ అధికారులు స్పందించి హనుమకొండ నగరంలో ప్రభుత్వ నియమా నిబంధనలు పాటించకుండా సమ్మర్ క్లాసుల పేరుతో నడుపుతున్నటువంటి ప్రైవేట్ కార్పొరేట్ విద్య సంస్థలపై చట్టపరమైన చర్యలు తీసుకొని వెంటనే ఆ విద్య సంస్థలను గుర్తించి మూసివేయాలన్నారు. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నగరంలో జిల్లా కేంద్రంలో ఉద్యమాలు చేస్తామని ప్రభుత్వాన్ని అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పరిమళ, జిల్లా కమిటీ సభ్యులు పురుషోత్తం, సాయికిరణ్, పథ్విరాజ్, సజన్, జగదీష్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

కులాతర వివాహం చేసిన కేవీపీఎస్ జిల్లా కమిటీ

నవతెలంగాణ-హనుమకొండ



కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యం లో శుక్రవారం హనుమకొండలోని దీన్ దయాల్ నగర్ కాలనీలో కులాంతర వివాహాన్ని నిర్వహించారు. కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి మంద సంపత్ తెలిపిన వివరాల ప్రకారం సుందరయ్య గ్రామం నివాసులు ఎండి ఇమ్రాన్, అనూష.. ఇరువురు ప్రేమించుకున్నారని అయితే వీరి కులాలు కాకుండా మతాలు కూడా వేరేనని వారు మమ్మలను సంప్రదించడంతో మా కమిటీ ఆధ్వర్యంలో వారి తల్లి దండ్రులను ఒప్పించి కులాంతర, మతాంతర వివాహం జరిపిం చామని తెలిపారు. అయితే ఈ వివాహానికి పెద్దలుగా కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం హనుమకొండ జిల్లా కమిటీ మరియు కెవిపిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మంద సంపత్, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు హాజరై వధూవరులను ఆశీర్వదించామని తెలిపారు. మహాత్మ జ్యోతిరావు,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ,పూలే సావిత్రి పెరియర్ రామస్వామి భగత్ సింగ్ మహనీయుల ఆదర్శాలని ముందుకు తీసుకెళ్లడం కోసం ఈ వివాహాన్ని అందరు ,కుల మాత పెద్దమనుషుల సమక్షంలో అంబేద్కర్ వాదుల సమక్షంలో భారత రాజ్యాంగంలో కల్పించిన స్వేచ్ఛ ,సమానత్వం, సౌభతత్వం, మనుషులందరూ ఒక్కటేనని ఎందుకంటే ప్రతి మనిషికి తోడు లేనిది ఈ సమాజంలో కుల మతాలకు తేడా లేదని అందరూ సమానమేనని తెలిపారు.

మరణంలో వీడని భార్య భర్తల బంధం

- భార్య మృతి చెందిన 24 గంటలోపే భర్త మృతి

నవతెలంగాణ-ఆత్మకూర్



బాల్యంలోనే వివాహము జరిగిన నాటి నుండి నేటి వరకు ఎంతో అన్యోన్యంగా ఉండే దంపతులలో భార్య గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలుసుకున్న భర్త 24 గంటల్లోపు మతి చెందిన సంఘటన ఆత్మకూరు మండలంలో చోటుచేసుకుంది. బంధువులు గ్రామస్తులు తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి. ఆత్మకూర్ మండల కేంద్రానికి చెందిన పొగాకుల సుగుణమ్మ (70) గుండెపోటుతో గురువారం మతి చెందారు. ఎంతో అన్యోన్యంగా ఉండే ఆ దంపతుల్లో భార్య మరణం తట్టుకోలేని భర్త పొగాకుల చేరాలు (80) 24 గంటలు గడువక ముందే తనూ తనువు చాలించాడు. వారి 60 ఏళ్ల వైవాహిక జీవితంలో ఈరోజు చిన్న గొడవ మచ్చుకైనా కనిపించలేదు, ఒకరిని విడిచి ఒకరు ఉండలేదు. ఎక్కడికి వెళ్లినా ఇద్దరు కలిసి వెళ్లే వారిని అలాంటి ఆదర్శ దంపతులు మరణంలో కూడా వారి బంధం వీడలేదని బంధువులు, గ్రామస్తులు కన్నీరుమున్నీరవుతున్నారు. వారికి ఇద్దరు ఆడపిల్లలు బుజ్జమ్మ, ప్రమీల ఉన్నారు.

రామకృష్ణకు డాక్టరేట్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



కాకతీయ విశ్వవిద్యాలయ తెలుగు విభాగ పరిశోధక విద్యార్థి ఎన్. రామకృష్ణకు యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి. ప్రొఫెసర్ ఎస్. నర్సింహాచారి డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ ఎస్.రామకృష్ణ 'వరంగల్ జిల్లా పద్యకవులలో అల్లూరి రాజేశ్వర కవి జీవితం, సాహిత్యం-ప్రత్యేక అధ్యయనం' అనే పరిశోధన అంశం పై విభాగ విశ్రాంత ఆచార్యులు ప్రొఫెసర్ కొంక యాదగిరి పర్యవేక్షణలో తన పరిశోధన పూర్తి చేసారు, హనుమకొండ జిల్లా లోని ఆత్మకూరు మండలం నీరుకుళ్ల గ్రామానికి చెందిన డాక్టర్ ఎస్.రామకష్ణ ప్రస్తుతం రామగుండం జూనియర్ కళాశాలలో తెలుగు అధ్యాపకుడి గా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎన్. రామకృష్ణను పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకలు, విద్యార్థులు అబినందించారు.

కాంగ్రెస్ మోసాలను ప్రజలకు వివరించాలి

నవతెలంగాణ-దామెర



కాంగ్రెస్ పార్టీ చేస్తున్న మోసాలను గ్రామాల్లో ప్రజలకు వివరించాలని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి బీఆర్ఎస్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండలం లో కార్యకర్తల సమావేశాల్లో పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ మోసాలను ప్రజలకు వివరించాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిందని ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని కాంగ్రెస్ చేస్తున్నటువంటి మోసాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తల సమావేశాల్లో అన్నారు. మండలంలోని దామెర, ఊరుగొండ, వెంకటాపూర్, లాదెళ్ల, పులుకుర్తి, ఓగులాపూర్, దమ్మన్నపేట, ముత్యాలపల్లి, వెంకటాపూర్, సింగరాజుపల్లి తదితర గ్రామాల్లో ఉదయం నుండి సాయంత్రం వరకు ఒక్కొక్క గ్రామానికి తిరుగుతూ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపు కోసం కార్యకర్తలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు సలహాలు చేస్తూ దిశా నిర్దేశం చేశారు. కాంగ్రెస్ పార్టీకి చేరికల మీద ఉన్న శ్రద్ధ ప్రజా సమస్యలపై లేదని అన్నారు. 2 లక్షల రుణమాఫీ, మహిళలకు ఇస్తామన్న 2500 రూపాయలు, తులం బంగారము, రైతులకు ఇస్తామన్న బోనస్ 500 ఏమైనాయని ఆయన డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ కాగితాల శంకర్, వైస్ ఎంపీపీ జాకీర్ అలీ, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గండు రామకష్ణ, గరిగే కష్ణమూర్తి, పున్నం సంపత్, దాడి మల్లయ్య, కేతి పెళ్లి శ్రీధర్ రెడ్డి, రాజిరెడ్డి, అఖిల్ పాషా, కిన్నెర రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ను భూస్థాపితం చేయాలి

- ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

పదేళ్లపాటు తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకొని అప్పుల పాలు చే సి ప్రజల ఆగ్రహానికి గురైన బీఆర్ఎస్‌ను భూస్థాపితం చేయాలని ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ పిలుపునిచ్చారు. శుక్ర వా రం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణలో ప్రజ లు కేసీఆర్‌పై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేశారని విమర్శించారు. బడుగు బలహీన వర్గాల నాయకులు, ఎమ్మెల్సీలు బస్వరాజు సార య్య, బండా ప్రకాష్‌లు ఇద్దరు ఆ పార్టీకి రాజీనామా చేసి ప్రజలతో ఉండాలన్నారు. ప్రజల మనోభావాలను అర్థంచేసుకొని ఒక దు ర్మార్గపు దోపిడీ కుటుంబాధిపత్య నిరంకుశ బీఆర్ఎస్‌తో తెగతెం పులు చేసుకొని ప్రజలలో కలవాలన్నారు. తెలంగాణ బహుజన వర్గాలను ఎస్సీ ఎస్టీ మైనారిటీ బిసి ప్రజలను నిర్లక్ష్యం చేసి ఒక్క సామాజిక వర్గం తన బంధు వర్గానికి వేల కోట్ల రూపాయలు వేల ఎకరాల భూములను ధారావతత్వం చేసిన వ్యక్తికి ఇంకా ఎంతకాలం ఊడిగం చేస్తారని ఆవేదన వెలుబు ఇచ్చారు. పేదల అభివద్ధి అడ్డుకోవడానికి ప్రభుత్వవిద్య వైద్య రంగాలను నిర్వీర్యం చేసి ప్రజలకు విద్య వైద్యం దూరం చేశాడని విమర్శించారు. 1200 మంది ఆత్మ బలిదానాలతో సాధించిన తెలంగాణను తెర్లు చేసి అప్పులపాలు చేసి ఇంకా 20 సంవత్సరాలు అయినా కోల్కోలేని దుస్థితికి తెచ్చాడని ఆవేదన చెందాడు

నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండలం కళ్లెం గ్రామానికి చెందిన శాడ రాజ్ కుమార్- సుప్రియ వివాహానికి విచ్చేసినవదంపతులను జనగామ జిల్లా కాంగ్రెస్ నాయకులు పోరెడ్డి మల్లారెడ్డి శుక్రవారం ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో లింగాల ఘనపురం మండల ఇంఛార్జి బూడిద సదానందం, కుందారం ఎంపీటీసీ రజిత ఉపేందర్, జీడికల్ దేవస్థానం చైర్మన్ ఏల మూర్తి, ఎస్సీ సెల్ మండలాధ్యక్షులు నర్సింగ రమేష్, మండల యూత్ అధ్యక్షులు చితకొరు సంపత్, మండల యూత్ వర్కింగ్ ప్రసిడెంట్ దేవరాయ రాజు, మండల నాయకులు ఎండీ సాదిక్, పీఏసీఎస్ డైరెక్టర్ టిప్పరపు రమేశ్, కళ్లెం గ్రామ యూత్ అధ్యక్షులు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-లింగాలగణపురం



మండలంలోని వడిచెర్ల గ్రామానికి చెందిన ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షురాలు గండి మంగమ్మ, యాదగిరి కుమారుడు చంద్రశేఖర్ మమత వివాహ మహోత్సవం గ్రామంలోని నక్షత్ర ఫంక్షన్ హాల్‌లో జరిగాయి.ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షులు శ్రీనివాస్, మండల యూత్ అధ్యక్షుడు శ్రీహరి, మండల సమన్వయ కమిటీ సభ్యురాలు భాగ్యలక్ష్మి, మండల నాయకులు రామచందర్, గణేష్, సంపత్, విష్ణు, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహ నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

మండలంలోని నమిలిగొండ గ్రామంలో భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నూతన విగ్రహ కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. కమిటీకి అధ్యక్షులుగా గాదె శ్రీధర్, ఉపాధ్యక్షుడిగా మోటం ప్రభాకర్, జవ్వాజి వెంకటస్వామి, ప్రధాన కార్యదర్శులుగా గాదె ప్రణయ్, కడమంచి శ్రీహరి, పాలెపు సతీష్, జింక దిలీప్ కుమార్, గాదె రాజు, కోశాధికారులుగా కోల హరిక్రిష్ణ ,గాదె రాకేష్, కళ్లెం శివ, కోటే తిరుపతి, సముద్రాల రామచంద్రు, పెద్దపుంద్ర రాజు రెడ్డి, సహాయ కార్యదర్శులు, డ్యాగల రాజేందర్, మోటం ప్రకాష్, జింక బిక్షపతి, మోటం నరేష్, గాదె రవి, జింక పరమేష్, పాలెపు శ్రీనివాస్, పాలేపు కుమారస్వామి, మారపాక బాబు, కడమంచి కమలాకర్, గౌరవ సలహాదారులు డ్యాగల ఉప్పల స్వామి, పురమాని ఐలోని, గాదె ఆదాం, కడమంచి యాకయ్య, అక్కిరెడ్డి ఆగారెడ్డి, పులి యాకయ్య, గౌరవ ముఖ్య సలహాదారుడు గాదె రాములు, గౌరవ ముఖ్య అతిథి పురుమాని రజాక్ యాదవ్, సభ్యులుగా అరిశెల శంకర్, సంకిడి చందు, మరపాక సునీల్, లద్దునూరి రాజు, అరిశెల తిరుపతి, ఓరుగంటి రమేష్, సముద్రాల రుద్రయ్య, మేకల జంపయ్య, జవ్వాజి రాజ్ కుమార్, ఆనంద్, గాదె రజినీకాంత్, విజయ్ కాంత్, బొమ్మెర సంపత్, అఖిల్, జింక ప్రదీప్, పెండల రమేష్, అక్కపల్లి రవితేజ, జింక కుమార్ గాదె ప్రభాకర్, కుమార్, యాకూబ్, నగేష్,డ్యాగల గోపాల్, పాలెపు మహేష్, ప్రశాంత్, మనోహర్,ధర్మప్రతిజ్ఞ, ఆనంద్ పాల్, జింక అశోక్,శ్రీకాంత్, రొడ్డక్రిష్ణ ఎన్నికయ్యారు.



కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని కేసిరెడ్డిపల్లి, బోనకొల్లూరు గ్రామాల నుండి పలువురు మాజీ వార్డ్ మెంబర్లు, నాయకులు సుమారు వంద మంది డీసీసీ జనగామ జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో కాంగ్రెస్ బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తామని, రానున్న రోజుల్లో ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా బచ్చన్నపేట మండలాధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డి, అరవింద్ రెడ్డి, మేకల రాజు, కేసిరెడ్డిపల్లి గ్రామాధ్యక్షుడు రమేష్, బోనకొల్లు గ్రామాధ్యక్షుడు స్వామి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

మండల సభ వాయిదా

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్



మండల అభివృద్ధి కోసం మూడు నెలలకోసారి జరిగే మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపిడిఓ ఉమాదేవి అధ్యక్షతన శుక్రవారం వాయిదా పడింది. ఎన్నికల కోడ్ ఉన్నందున మండల ప్రాదేశిక సభ్యుల కోరం ఉన్నప్పటికీ వాయిదా వేస్తున్నట్లు ఎంపీపీ కందుల రేఖ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు గన్ను నర్సింహులు, బెల్లపు వెంకటస్వామి, సింగపురం దయాకర్, బూర్ల లత, గుర్రం రాజు, పురుమాని రజాక్, మునిగాల రాజు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



అన్నా అంటే నేను ఉన్న అంటున్న వెంకట చారి

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని కట్కూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్‌నాయకులు, సామాజికవేత్త నల్లనాగుల వెంకటాచారి మానుకోట మనమ్మ యాదగిరి కూతురు వివాహానికై ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వెంకటాచారికి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కిసాన్ స్టేట్ కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్, గ్రామాధ్యక్షుడు పుట్ట నరసింహులు, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొజ్జ అభయ్ కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సిల్వర్ బిక్షపతి, పల్లపు మురళి, పిట్టల శ్రీనివాస్, బండి హనుమంత రెడ్డి, మంగలి చంద్రయ్య, లింగంపల్లి రాజు, జంగ లక్ష్మయ్య, గొడుగుల సతీష్, తమ్మిడి ఆంజనేయులు, బొజ్జ అభయ్, మరికింది అనిల్, నిడిగొండ శ్రీమణి చంద్ర, ముశిని అఖిల్, దుల్మిట సంజయ్ నంద, గాగిలాపురం అజయ్, ఏనుగులకుంట్ల ప్రశాంత్ పాల్గొన్నారు.

ప్రభుత్వ సలహాదారుని కలిసిన మల్లారెడ్డి

నవతెలంగాణ-లింగాలగణపురం



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారు మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్ రెడ్డిని శుక్రవారం జనగామ జిల్లా కాంగ్రెస్ నాయకులు పోరెడ్డి మల్లారెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచాలు అందజేశారు.

అత్యధిక మెజార్టీతో గెలవడం ఖాయం

నవతెలంగాణ-జఫర్‌గడ్

వరంగల్ పార్లమెంటు స్థానం బీజేపీ గెలుపును అడ్డుకోవడం ఎవరి తరం కాదు, ఎన్నికల్లో వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి ఆరూరి రమేష్ ఊహించని రీతిలో అత్యధిక మెజారిటీతో గెలవడం ఖాయం అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో పార్టీ కార్యాలయాన్ని రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు ప్రారంభించారు. జఫర్గడ్ శక్తి కేంద్రం ఇంచార్జ్ ఏదులాపురం జయశంకర్ ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర నాయకులు మాదాసు వెంకటేష్ మాట్లాడుతూ ఊసరవెల్లి లెక్క పార్టీని మారుతున్న కడియం శ్రీహరి కడియం కావ్య చిత్తుగా ఓడిపోవడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండలాధ్యక్షుడు మదన్మోహన్, మాజీ ఎంపీపీ గాదెపాక అయోధ్య, మండల నాయకులు మేకల పవన్ యాదవ్, చీకటి శ్రీనివాస్, చవన బోయిన శ్రీనివాస్, అన్నే బోయిన సంతోష్, మొట్టుక ప్రేమ్, నల్ల తీగల చిరంజీవి, రమేష్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

- జిల్లా పౌరసరఫరాల అధికారిణి రోజా రాణి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్/బచ్చన్నపేట



బచ్చన్నపేట మండలంలోని నాగిరెడ్డిపల్లి, పడమటికేశవాపూర్, రామచంద్రపురం, కొన్నె, ఇటుకాలపల్లి పీఏసీఎస్‌లు, గంగాపురం ఐకేపీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం జిల్లా పౌరసరఫరాల అధికారిణి రోజా రాణి సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఆరబోసిన ధాన్యాన్ని పర్యవేక్షించి, తేమ శాతంపై సంబంధించిన రైతులకు అవగాహన కల్పించారు. కొనుగోలు చేసిన ధాన్యం కాంటా అవ్వగానే ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తరలించాలని, ఓపీఎంఎస్ వెంటనే నమోదు చేయాలని కేంద్ర నిర్వాహకులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో మౌలిక వసతుల గురించి సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానిక (బచ్చన్నపేట) చల్లా మిల్లు, లక్ష్మి వేంకటేశ్వర, లక్ష్మి శ్రీనివాస, శ్రీమిత్ర మిల్లులను సందర్శించి పర్యవేక్షించారు. ఈ నేపథ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చిన ధాన్యం లారీలను త్వరితగతిన దిగుమతి చేయాలని మిల్లు యజమానులను ఆదేశించారు. అదే విధంగా ఓపీఎంఎస్‌లో నమోదు చేయాలని మిల్లర్లకు సూచించారు.

పార్లమెంట్ ఎన్నికల్లో కావ్యను గెలిపించండి

- తొర్రూరు మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తా
- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

నవతెలంగాణ-తొర్రూరు



తొర్రూరు మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక ప్రణాళికతో చర్యలు చేపడతానని, పార్లమెంట్ ఎన్నికల్లో వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యను గెలిపించాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల లో పర్యటించారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పట్టణంలో ఏమేం సౌకర్యాలు కల్పించాలో ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మున్సిపాలిటీలోని అన్ని వార్డులలో ప్రజలకు ఎలాంటి సమస్యలు రాకుండా పరిష్కారం చేస్తామన్నారు. ప్రభుత్వం నుండి నిధులు కేటాయించి సమస్యలు పరిష్కరిస్తానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన కొద్ది రోజుల్లోనే ఐదు గ్యారంటీలను అమలు చేస్తుందని గుర్తుచేశారు. కేంద్రంలో సైతం కాంగ్రెస్ అధికారంలోకి రావాలంటే వరంగల్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యను గెలిపించాలన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే పేదలకు న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జీనుగా సురేందర్ రెడ్డి, కౌన్సిలర్ నర్కూటి గజానంద్, పట్టణాధ్యక్షులు సోమ రాజశేఖర్, నియోజకవర్గ నాయకులు పెదగాని సోమయ్య, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు జలకం శ్రీనివాస్, నాయకులు గంజి ప్రసాద్ రెడ్డి, నరేందర్ రెడ్డి, నడిగడ్డ శ్రీనివాస్, రాజేష్ యాదవ్, ముదసాని సురేష్, కర్ర అశోక్ రెడ్డి, జలగం వెంకన్న, మహేశ్వరి, రాణి, అనిత తదితరులు పాల్గొన్నారు.

పెద్దమ్మ గుడి నిర్మాణానికి భూమి పూజ

నవతెలంగాణ-నెల్లికుదురు



మండలంలోని నైనాల గ్రామంలో ముదిరాజుల కుల ఆరాధ్య దైవం పెద్ద మ్మతల్లి గుడి భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ తెలిపారు. శుక్రవారం కులస్తులతో కలిసి ఆలయ నిర్మాణ పనులు నిర్వహించారు. ముదిరాజ్‌ల కులఆరాధ్య దైవం పెద్దమ్మతల్లి గుడి భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెపా యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ముదిరాజ్ కులస్తుల ఏకార్యక్రమం చేసిన కుల ఆరాధ్య దైవంగా భావించే పెద్దమ్మ తల్లి ఆశీర్వాదం తీసుకోవాలని, అలాగే అన్ని గ్రామాల్లో పెద్దమ్మ గుడులు నిర్మించుకోవాలని, భవిష్యత్‌లో ప్రభుత్వం కూడా అన్ని గ్రామాల్లో పెద్దమ్మ గుడులు అధికా రికంగా నిర్మించాలని కోరారు.

ఈ కార్యక్రమం నైనాల గ్రామ ముదిరాజ్ కుల పెద్ద మనిషి తోట ఉప్పలయ్య, మత్స శాఖ అధ్యక్షులు బత్తిని వెంకన్న అధ్వర్యంలో మెపా రాష్ట్ర కార్యదర్శి తోట రమేష్ సలహా మేరకు నిర్వహించారు. ఈ కా ర్యక్రమంలో మెపా రాష్ట్ర ఉపాధ్యక్షులు చిరుత వెంకటేశ్వర్లు, జిల్లా మెపా ప్రధాన కార్యదర్శి దుండి అశోక్, డివిజన్ అధ్యక్షులు సింగాని మహేష్, ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు చిల్ల సహదేవ్, మత్స్య శాఖ చీఫ్ ప్రమోటర్ కొత్తూరు రమేష్, మండలాధ్యక్షుడు కుక్కల ఐలయ్య, తోట సురేష్, లక్ష్మణ్ మల్లయ్య దుస్స యాకయ్య నైనాల ముదిరాజ్ సంఘం కులపెద్దమనిషి తోట ఉప్పలయ్య, తోట నరసయ్య, తోట వెంకన్న, సొసైటీ అధ్యక్షుడు బత్తిని వెంకన్న, ఉపాధ్యక్షు డు నారబోయిన వెంకన్న, నారబోయిన మల్లయ్య, తోట యాకయ్య, తోట వీరస్వామి, నారబోయిన గుట్టయ్య,తోట అనిల్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తో తెగతెంపులు చేసుకోవాలి

- ఉద్యమకారుల రాష్ట్ర కమిటీ అధ్యక్షులు కూరపాటి వెంకట నారాయణ

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్



నిరంకుశ, దుర్మార్గపు దోపిడీ, ఆధిపత్య కుటుంబ పాలన సాగించిన బీఆర్ఎస్ పార్టీతో ఆపార్టీలో మిగిలిన ఆ కాస్త నాయకులు తెగతెంపులు చేసుకోవాలని ఉద్యమకారుల రాష్ట్ర కమిటీ అధ్యక్షులు కూరపాటి వెంకట నారాయణ సూచించారు. శుక్రవారం నియోజక వర్గ కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ పేదల సంక్షేమాన్ని మరచి, బీఆర్ఎస్ పాలనలో ప్రభుత్వ విద్యా, వైద్య రంగాన్ని నిర్వీర్యం చేసి, రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించినదని ధ్వజమెత్తారు.ఒకే ఒక్క సామాజిక వర్గమైన తన బంధువులకు కేసీఆర్ రాబందుల రాష్ట్ర సంపదను అప్పనంగా వేల కోట్లరూపాయలను దారాదత్తం చేశాడని మండిపడ్డారు. అలాంటి దుర్మార్గుడికి ఇంకెంత కాలం ఈ ప్రాంత నాయకులు ఊడిగం చేస్తారని ప్రశ్నించారు. రాష్ట్రంలో పదేండ్ల కాలంలో 8 వేల మంది పేద రైతులు ఆత్మహత్యలకు కారకుడు కేసీఆర్ అన్నారు. 12వందల మంది బలిదానాలతో సాధించుకున్న తెలంగాణ, మిగులు రాష్ట్రంను అప్పుల కుప్పగా మార్చిన ఘనత కేసీఆర్‌దే అన్నారు. ప్రజల మనోభావాల్ని గుర్తెరిగి ప్రస్తుత ఎమ్మెల్సీలుగా సాగుతున్న మండల శాసన మండలి వైస్ చైర్మన్ బండా ప్రకాష్, సభ్యులు బస్వరాజు సారయ్య తక్షణమే బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి, ప్రజల్లో మమేకం కావాలని కోరారు. పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలకు ద్రోహం చేసిన బీఆర్ఎస్‌కు డిపాజిట్లు దక్కవని అన్నారు.

మత్స్యకారులకు జలసిరులు కురియాలి

- ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామ్ చందర్ నాయక్

నవతెలంగాణ-మరిపెడ



పెద్దమ్మతల్లి చల్లని దీవెనలు ప్రజలపై ఉండాలని, రానున్న కాలంలో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరగాలని మత్స్య కార్మికులకు జలసిరులు కురియాలని ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచంద్రు నాయక్ ఆకాంక్షించారు. శుక్రవారం మండలంలోని యల్లంపేట గ్రామంలో ముదిరాజ్ కులస్తుల ఆధ్వర్యంలో నిర్మించిన పెద్దమ్మతల్లి ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరై ఆలయంలో తల్లికి పూజలు చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వచ్చే కాలంలో పాడి పంటలు సమృద్ధిగా పండాలని అన్నారు. మత్స్యపారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు బత్తెం లక్ష్మణ్ మాట్లాడుతూ ఆలయ ప్రారంభోత్సవంలో భాగంగా శుక్రవారం ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు.అనంతరం మహా అన్నాదాన కార్యక్రమం నిర్వహించారు. నేడు పెద్దమ్మతల్లికి భోనాలు చెల్లించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్యసంఘం సభ్యులు దుండి వీరన్న, బొద్దు ఆంజనేయులు, బత్తెంఅశోక్, గుడిసె శ్రీనివాస్, ఉప్పలయ్య, గుడిసె వెంకన్న, కాంగ్రెస్ యల్లంపేట నాయకుడు కొండం దశరథ, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ రవి, సైదా, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు తాళ్లపల్లి రఘు, మాజీ సర్పంచ్ తాళ్లపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

డ్రైవర్ నిర్లక్ష్యంతో ఒకరు మృతి

నవతెలంగాణ-నర్మెట్ట



డ్రైవర్ నిర్లక్ష్యంతో ఒకరు మృతి చెందిన ఘటన నర్మెట్ట మండలంలోని మచ్చుపహాడ్ గ్రామంలో చోటు చేసుకుంది. నర్మెట్ట ఎస్సై శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం మచ్చుపహాడ్ గ్రామానికి చెందిన కొంపెల్లి మైసయ్య ఉదయం మచ్చుపహాడ్ నుండి సూర్యబండ తండా వైపు రోడ్డు పక్కన వాకింగ్‌కు వెళ్తుండగా సూర్యబండతండా వైపు నుండి మచ్చుపహాడ్ గ్రామం వైపు వస్తున్న మహేంద్ర మాక్సిమో వాహనం నడుపుతున్న డ్రైవర్ కొత్త కుమార్ నిర్లక్ష్యంగా నడుపుకుంటూ రాంగ్ రూట్లో ఎదురుగా వెళ్లి మైసయ్యకు ఢీ కొట్టారు. అతని తలకు చాతికి తీవ్ర గాయాలు కాగా జనగామ జిల్లా ఏరియా హాస్పిటల్‌కు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు. మైసయ్య కొడుకు రాజేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నర్మెట్ట ఎస్సై శ్రీకాంత్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

నవతెలంగాణ-తరిగొప్పుల

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం మండల పరిధిలోని సోలిపురం గ్రామంలో చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై అయ్యాల శ్వేత చెప్పిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఉచ్చేంతల శ్రీను (47) 10 ఎకరాల వ్యవసాయ పొలం ఉంది. 30 సంవత్సరాల నుండి వ్యవసాయం చేస్తున్నాడు. తన వ్యవసాయ పొలంలో ఇప్పటి వరకు నాలుగు బోర్లు వేయించడం జరిగింది. కానీ నీళ్ల లేక అవి విఫలమయ్యాయి. దీనికి తోడు అతను కొత్తగా ఇల్లు కూడా నిర్మించారు. వీటన్నిటికీ డబ్బులు లేక అప్పు చేశారు. అతను వేసిన వరి పంట సరిగ్గా రాక తీసుకున్న అప్పు ఎలా తీర్చాలో తెలియక శుక్రవారం ఉదయం తన వ్యవసాయ బావి దగ్గరికి వెళ్లి సర్కార్ తుమ్మ చెట్టుకు ఉదయం తాడుతో ఉరి వేసుకొని మృతి చెందారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్వేత తెలిపారు.



బావిలో పడి వృద్ధుడు మృతి

నవతెలంగాణ-ఇనుగుర్తి

ప్రమాదవశాస్తు బావిలో పడి వృద్ధుడు మృతి చెందిన సంఘటన మండలంలోని అయ్యగారిపల్లిలో గ్రామంలో చోటుచేసుకుంది. కుటుంబసభ్యుల వివరాల ప్రకారం.. మలిశెట్టి సారయ్య (70)గత రెండు రోజుల క్రితం సాయంత్రం బయటకు వెళ్ళి ఇంటికి తిరిగి రాలేదని తెలిపారు. శుక్రవారం గ్రామంలోని బేటిచెరువు సమీపంలోని బావిలో శవమై తేలాడని చెప్పారు. సారయ్య మతిస్థిమితం లేక గత కొంత కాలంగా భాదపడుతున్నట్లు గ్రామస్తులు తెలిపారు. మృతుడికి భార్యతో పాటు ఇద్దరు కూతుర్లు ఉన్నారు.



హార్వెస్టర్ కిందపడి రైతు మృతి

నవతెలంగాణ-మరిపెడ

ప్రమాదవశాత్తు హార్వెస్టర్ కిందపడి రైతు మృతి చెందిన ఘటన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం గాలివారి గూడెం గ్రామ పరిధిలో శుక్రవారం తెల్లవారుజామున జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గాలివారి గూడెం పరిధిలోని టీలవత్ తండా చెందిన టీలావత్ వెంకన్న(36) వ్యవసాయం, కూలీ చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలోనే గురువారం రాత్రి పొలాన్ని కోపించడానికి వెళ్లాడు. ఈ క్రమంలో శుక్రవారం తెల్లవారుజామున ప్రమాదవశాత్తు వరి కోత కోస్తున్న హార్వెస్టర్ కింద పడి మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతుడికి భార్యతో పాటుగా ఇద్దరు పిల్లలు ఉన్నారు. కాగా అతని కుటుంబాన్ని ఆదుకోవాలని తండావాసులు ప్రభుత్వాన్ని కోరారు.

కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మృతి

నవతెలంగాణ-లింగాలగణపురం



మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గట్టగళ్ళ యాదగిరి అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతునికి భార్య ఇద్దరు కుమారులు ఇద్దరు కూతుర్లు ఉన్నారు.

వాహనాలను తనిఖీ చేసిన ఎస్పీ సుధీర్ కేకన్

నవతెలంగాణ-గూడూరు

మండల కేంద్రంలో శుక్రవారం సాయంత్రం ఆకస్మికంగా మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ కేకన్ వాహనాల తనిఖీ నిర్వహించారు. నేషనల్ హైవే 365 రోడ్డుపై వచ్చి పోయే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఆర్టీసీ బస్సుల్లో కూడా తనకి చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్పీ వాహనాల తనిఖీ వద్ద విధులు నిర్వర్తించే అధికారులకు పలు సూచనలు చేశారు. ఓటర్లను ప్రభావితం చేసే విధంగా అక్రమంగా నగదు,మద్యం రవాణాను అరికట్టడానికి ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని అధికారులకు సూచించారు. వాహనాలు తనిఖీ చేస్తున్న గ్రామంలో వాహనాలకు బ్లాక్ ఫిల్మ్‌లనుతొలగించారు.వాహనదారులు తప్పనిసరిగా తగు జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు. ఈ తనిఖీల్లో సిఐ బాబురావు, ఎస్సై నగేష్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



వికలాంగురాలికి వీల్‌చైర్ అందజేత



నవతెలంగాణ-బయ్యారం

మండల కేంద్రానికి చెందిన ఆటపాముల అమూల్య వికలాంగ బాలికకు స్మైల్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం వీల్‌చైర్ అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ట్రైనీ ఐపీఎస్ చేతన్ హాజరై అమూల్యకు వీల్‌చైర్ బహూకరించారు. ఫౌండేషన్ నుండి ఇప్పటి వరకు 126 వీల్‌చైర్లు అందజేసినట్లు తెలిపారు. ఫౌండేషన్ సేవలను ట్రైనీ ఐపీఎస్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిఐ రవి, ఎస్సై మౌలానా, ఫౌండేషన్ అధ్యక్షులు శ్రీనివాస్, కార్యదర్శి శ్రీ రాములు, మేనేజర్ రమేష్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలిగా దేవులపల్లి యాకలక్ష్మి



నవతెలంగాణ-ఇనుగుర్తి

ఇనుగుర్తి టౌన్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలిగా దేవులపల్లి యాకలక్ష్మిని నియమించినట్లు మండలాధ్యక్షురాలు ఒర్రె కవిత తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో కాంగ్రెస్ మహిళల కార్యకర్తల జరిగిన సమావేశంలో మండల కేంద్రానికి చెందిన దేవులపల్లి యాకలక్ష్మికీ టౌన్ అధ్యక్షురాలిగా నియమాకపత్రాన్ని జిల్లా అధ్యక్షురాలు సునావత్ రాధా అందజేశారు. ఈ కార్యక్రమంలో మండ్కువధ్యక్షుడు కరెల్లి సతీష్, గ్రామాధ్యక్షుడు గంజి రాజేందర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు దేవులపల్లి వెంకన్న, జిల్లా నాయకులు చిన్నాల కట్టయ్య, గుజనూరి బాబురావు, కొట్టం మహేందర్, వల్లముల మురళి, ఖాన్, ప్రభాకర్, యాకన్న గ్రామ, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మే డేను జయప్రదం చేయండి

- సీపీఐ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ

నవతెలంగాణ-మరిపెడ

ప్రపంచవ్యాప్తంగా జరిగే 138వ మేడేను శ్రామిక కార్మిక వర్గాలు రైతు లేబర్ యూనియన్ వర్గాలు, కార్మిక సంఘాలన్ని ఏకమై 138వ మే డే విజయవంతం చేయాలని సీపీఐ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ అన్నారు. మరిపెడ పట్టణ కేంద్రంలోని స్థానిక ఎఫ్‌సీఐ గోదాం దగ్గర మే డే సంబరాల పోస్టర్‌ను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1867 మొదటి మేడే కార్మిక సంఘాలుగా ఏర్పడి జరపడం జరిగిందని, 12 గంటలు ఉన్న పని దినాన్ని 8 గంటల పనిదినాలపై కదం తొక్కిన కార్మిక కార్మిక వర్గాలు మేడే ద్వారా సాధించుకొని విజయవంతమయ్యాయని,దేశంలో పెట్టుబడిదారుల పాలను అంతం చేసి ఎర్రకోటపై ఎర్రజెండా ఎగరేయడమే కార్మిక ప్రధాన లక్ష్యం మని అన్నారు. దేశంలో 75 సంవత్సరాల స్వాతంత్ర భారతంలో కార్మిక వర్గాలు దశాబ్ద కాలంగా పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాల్లో 29 కార్మిక చట్టాలను సమూలంగా రద్దుచేసిన బిజెపి ప్రభుత్వానికి రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పి శ్రామిక కార్మిక వర్గాల అనుకూలమైన ఇండియా కూటమిని అభ్యర్థులను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి మల్లెపాక యాకన్న, ఏఐటీయూసీ నాయకులు నారాయణ, అంజి, వెంకన్న, పాక వెంకన్న, రమేష్, సైదులు, బద్రి రమేష్, తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్ర స్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించిన విద్యార్థినికి సన్మానం

నవతెలంగాణ-గార్ల

ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన మండలంలోని బుద్దారం గ్రామానికి చెందిన పల్లె బోయిన ప్రణీతను స్థానిక మంగపతిరావు భవనంలో గొర్రెల, మేకల పెంపక దార్ల సంఘం అధ్వర్యంలో శుక్రవారం శాలువతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఇమ్మడి గోవింద్ అధ్యక్షతన జరిగిన సన్మాన కార్యక్రమంలో పలువురు వక్తలు మాట్లాడుతూ బుద్దారం గ్రామానికి చెందిన పేద కుటుంబానికి చెందిన పల్లెబోయిన నాగరాజు-అరుణ దంపతులకు చెందిన ప్రణీతను పాల వ్యాపారం చేస్తూ ఖమ్మంలోని శ్రీ చైతన్య కళాశాలలో ఇంటర్ ఎంపీసీ ప్రథమ సంవత్సరం చదివిసున్నారు. ప్రణీత 470/468 మార్కులు సాధించడం అభినందనీయం అన్నారు. ప్రణీత మరింతగా పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గొర్రెల, మేకల పెంపకం దార్ల సంఘం నాయకులు సంపసాల వెంకన్న, జడ శ్రీను, తెలగర్ల నాగేశ్వరరావు, యూటీఎఫ్ జిల్లా నాయకులు సుందర్ కుమార్,సభ్యులు నాగేశ్వరరావు,నంద్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.



ప్రైవేట్ హాస్పిటల్‌లో ఆకస్మిక తనిఖీ

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కళావతి


నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని ప్రైవేట్ ఆసుపత్రులను శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కళావతి ఆకస్మిక తనిఖీ చేశారు. మండలంలోని శ్రీరామ క్లినిక్, అర్జున్ డయాగ్నోస్టిక్ సెంటర్, మధు ల్యాబ్, శ్రీ గట్టు ముఖాంబికా ప్రాథమిక చికిత్సాలయం తనిఖీ చేశారు. హాస్పిటల్ మేనేజ్మెంట్ వారు ధరల పట్టికను ప్రదర్శించాలని, సిబ్బంది వివరాలు, వారి అర్హత సర్టిఫికెట్స్ ఆసుపత్రులలో ఉంచాలని, బయోమెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్, పొల్యూషన్ సర్టిఫికెట్స్ రెన్యూవల్ చేయించుకోవాలని ఆమె పేర్కొన్నారు. అర్హత లేకుండా నడిపిస్తున్న అర్జున్ దయాగ్నోస్టిక్ సెంటర్, మధు ల్యాబ్ లకు,శ్రీముఖాంబికా ప్రాథమిక చికిత్సాలయం పరిధికిమించి చికిత్స చేస్తున్నట్లుగా గుర్తించి నోటీసులు జారీచేశారు. ఈ తనిఖీలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ సాగర్, సిహెచ్ఓ చందు, ఆరోగ్య విద్యా బోధకులు బి.టమహేందర్‌రెడ్డి, డిపిఓఎన్‌హెచ్ఎం రుక్ముద్దీన్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-బయ్యారం

మేజర్ గ్రామ పంచాయతీ బయ్యారంలో శుక్రవారం మహిళా కాంగ్రెస్ నాయకత్వంలో రెండవ రోజు రామాలయం రోడ్డు నుండి గాంధీ సెంటర్ వరకు ఇంటింటి ప్రచారం చేస్తూ మహిళలకు బొట్టు పెట్టి మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి పోరిక బలరాం నాయక్ చేతి గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల్లో 6 గ్యారంటీ పథకాలు అమలు చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు కొండపల్లి లక్ష్మి, మాజీ ఉప సర్పంచ్ వీరబోయిన కవిత, మండ రేణుక, మాలోద్ పార్వతి, మూల ఉషారాణి, మాలోత్ చంద్రకళ, పట్టణాధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బలరాం నాయక్ గెలుపు కోసం ప్రతీ కార్యకర్త కష్టపడాలి

- సొంత పార్టీకే మోసం చేస్తే చర్యలు తప్పవు
- ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్





నవతెలంగాణ-గూడురు

మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బలరాం నాయక్ గెలుపు కోసం ప్రతీ కార్యకర్త, నాయకుడు సైనికుని వలె పనిచేసి భారీ మెజార్టీతో గెలిపించాలని, ఎవరైనా సొంత పార్టీకి మోసం చేసినట్లయితే కఠిన చర్యలు ఉంటాయని ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ అన్నారు. శుక్రవారం గూడూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ కార్యాలయంలో మండలాధ్యక్షులు చిట్ల వెంకన్న అధ్యక్షతన కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్ పాల్గొన్నారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడుతూ సొంత పార్టీకే ద్రోహం చేసే ఏ వ్యక్తినైనా విడిచి పెట్టే ప్రసక్తే లేదని, పార్టీ క్రమశిక్షణలో నడవాలని సూచించారు. గత ఎన్నికల్లో వెన్నుపోటు పొడిచే రాజకీయాలు చేసిన ప్రతీ ఒక్కరిని తీవ్రంగా హెచ్చరించారు.గ్రూపు రాజకీయాలు చేసినా, గ్రూపులు కట్టినా ఊరుకునే ప్రసక్తే లేదని పార్టీ క్రమశిక్షణ చర్యలు తప్పక తీసుకుంటామని హెచ్చరించారు. ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్ మాట్లాడుతూ ప్రతీ కార్యకర్త నాయకులు నా గెలుపు కోసం కృషి చేయాలని అన్నారు. వివిధ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలోకి చేరిన వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ మేనిఫెస్టోకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు రమేష్ చందర్ రెడ్డి,ప్రదీప్ రెడ్డి, గూడూరు మండలాధ్యక్షులు చిట్ల వెంకన్న, గూడూరు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, గూడూరు మండల యూత్ అధ్యక్షులు బొల్లికొండ మధు, మహబూబాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చంటి స్వామి, జిల్లా కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల నరేష్ రెడ్డి, జిల్లా నాయకులు రమణారెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి అర్రెమ్ వీరస్వామి,మండల మహిళా నాయకురాలు అయిలబోయిన సమ్మక్క, మండల నాయకులు సతీష్‌రావు, టౌన్ మాజీ ఉపసర్పంచ్ శివరాత్రి సంపత్, మండల సీనియర్ యూత్ కాంగ్రెస్ నాయకులు తంగళ్ళపల్లి సునీల్, వల్లెపు నాగరాజు, హెచ్.మనోజ్, కిషన్, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు, గ్రామాధ్యక్షులు, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే విస్తృత ప్రచారం..

మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపు కోసం మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ శుక్రవారం మండల కేంద్రంలో వినూత్నంగా ప్రచారం చేపట్టారు. మండల కేంద్రంలోని అన్ని షాపులను తిరుగుతూ టీ చేస్తూ, పండ్లను విక్రయిస్తూ, చేపలను విక్రయిస్తూ, ఫాన్స్ కడుతూ, ఆటో నడుపుతూ వినూతనంగా ప్రచారం చేపట్టారు. ప్రచారం ప్రజలను ఆకట్టుకుంది. ఎమ్మెల్యే వెంట మండల నాయకులు పాల్గొన్నారు.

రైతులను మోసం చేసింది బీఆర్ఎస్ పార్టీనే

- ఝాన్సీ, యశస్విని రెడ్డిలను విమర్శించే స్థాయి ఎర్రబెల్లికి లేదు
- పీఏసీఎస్ చైర్మన్ హరిప్రసాద్



నవతెలంగాణ-తొర్రూరు

రైతులకు రుణమాఫీ అమలు చేయకుండా గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులను మోసగించిందని, రాష్ట్రంలో అధికారం కోల్పోగానే ఆపార్టీ నాయకులు రుణమాఫీపై ఉచిత సలహాలు ఇవ్వడం సిగ్గుచేటని పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరి ప్రసాద్, తొర్రూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హామ్య నాయక్‌లు ఆరోపించారు. డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ 2014, 2018లో రూ. లక్ష రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి రైతులను మోసం చేయడం వల్లే రైతులు కాంగ్రెస్‌ని అధికారంలోకి తీసుకొచ్చారన్నారు. హరీష్ రావు రాజీనామా చేస్తే ఏమవుతుందని, రైతులను మోసం చేసిన కేసీఆర్‌తో రాజీనామా చేయించాలని డిమాండ్ చేశారు. హరీష్ రావు రాజీనామా ఓ బూటకమని, రాబోయే రోజుల్లో ప్రతిపక్ష హోదా కేటీఆర్‌కే ఉంటుందన్నారు. కాంగ్రెస్ హయంలో మంచినీటి సమస్య ఉందని హరీష్ రావు మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడుతూ ఏలాంటి సమస్యలు రాకుండా పరిష్కారం చేస్తుందన్నారు. ఎమ్మెల్యే ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి 47 వేల ఓట్లు మెజార్టీ వచ్చిందని, పార్లమెంట్ ఎన్నికల్లో నియోజకవర్గంలో 20వేల మెజార్టీవస్తుందని ఎర్రబెల్లి మాట్లాడుతున్నారని, కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్యకు పాలకుర్తి నుండి 50 వేల మెజార్టీ రావడం ఖాయమన్నారు.ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, ఝాన్సీ రెడ్డిలు తలుపులు తెరిస్తే పాలకుర్తిలో బీఆర్ఎస్‌కు డిపాజిట్ దక్కదన్నారు. పాలకుర్తిలో ఎర్రబెల్లి అభివృద్ధి ఎక్కడ చేశాడో చెప్పాలని, కాంగ్రెస్ చెప్పిందే చేస్తుందన్నారు.రాబోయే రోజుల్లో పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి సీఎం రేవంత్‌రెడ్డి 200 కోట్లు కేటాయిస్తున్నారని అన్నారు.అనంతరం మహిళ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు పింగిలి ఉష మాట్లాడుతూ ప్రజలకు సేవ చేసేందుకు వచ్చిన ఝాన్సీ రెడ్డి, యశస్విని రెడ్డిలను పాలకుర్తిలో అత్తా కోడళ్ల పెత్తనమని ఎర్రబెల్లి మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. కుట్టు మిషన్ పేరుతో శ్రీనిధి నిధులను దోచుకొని మహిళలను మోసం చేసిన ఘనత ఎర్రబెల్లిదని ఆరోపించారు. ఝాన్సీ,యశస్విని రెడ్డిలను విమర్శించే అర్హత ఎర్రబెల్లికి లేదన్నారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు హనుమాండ్ల తిరుపతిరెడ్డి, మండలాధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణాధ్యక్షుడు సోమ రాజశేఖర్, కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు పెదగాని సోమయ్య,ఈజీఎస్ డైరెక్టర్ లింగాల వెంకటనారాయణ గౌడ్, ఏఎంసీ మాజీ చైర్మన్ అనుమాండ్ల నరేందర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జినుగా సురేందర్ రెడ్డి, నాయకులు చాపల బాపురెడ్డి, కందాడి అచ్చిరెడ్డి, నరేందర్ రెడ్డి, బిక్షం గౌడ్, కిషన్ యాదవ్, వరప్రసాద్, వెంకట్ రెడ్డి,దొంగరి శంకర్, బిజ్జాల అనిల్, బచ్చలి లక్ష్మణ్, ముద్దసాని సురేష్, సాయి మల్లు, మహేశ్వరి, అనిత, రాణి, యశోద తదితరులు పాల్గొన్నారు.

వ్యాపార కేంద్రంగా అభివృద్ధి చెందుతున్న తొర్రూర్

- కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి



నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు రెవెన్యూ డివిజన్ కేంద్రం వ్యాపార కేంద్రంగా అభివృద్ధి చెందుతుందని, అనేక రకాల వ్యాపారాలకు తొర్రూరు కేంద్రంగా విలసిల్లుతుందని పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలో సోమ వర్ష సురేందర్ రెడ్డి ఏర్పాటు చేసిన భవ్య బోటిక్, ఫ్యాషన్ డిజైనర్ మ్యాచింగ్ సెంటర్‌ను ప్రారంభించారు.అనంతరం మాట్లాడుతూ చిరువ్యాపారులు స్వయం ఉపాధితో ఆర్థిక భరోసా సాధించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హనుమాండ్ల తిరుపతిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరి ప్రసాద్, మున్సిపల్ వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, పట్టణాధ్యక్షుడు సోమ రాజశేఖర్, నాయకులు పెదగాని సోమయ్య, నరేందర్ రెడ్డి, గంజి విజయ పాల్ రెడ్డి, గంజి దేవేందర్ రెడ్డి ప్రసాద్ రెడ్డి, కిషన్ యాదవ్, ముద్దం విక్రం రెడ్డి, వరప్రసాద్, బచ్చలి లక్ష్మణ్,నరేష్ రెడ్డి, ముద్దసాని సురేష్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవం



నవతెలంగాణ-మరిపెడ

మండలంలోని ఆనెపురం గ్రామంలో గ్రామదేవత బొడ్రాయి, ముత్యాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలు శుక్రవారం వైభవంగా నిర్వహించారు.ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించారు.అదేవిధంగా నాభిశిలా బొడ్రాయితో పాటు ముత్యాలమ్మ తల్లి ఏకశిల విగ్రహాలను వీధి వీధిన ఊరేగించారు. ఊరేగింపు సమయంలో భక్తులు జలాభిషేకం, కుంకుమాభిషేకం, పుష్పాభిషేకం చేశారు. గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషంగా ఉండాలని గ్రామ దేవతలకు నైవేద్యం సమర్పించారు. సాయంత్రం మహిళలు భక్తిశ్రద్ధలతో తయారు చేసిన బోనాలను పసుపు కుంకుమతో అలంకరించి, నెత్తిన పెట్టుకొని డప్పు చప్పులతో ఊరేగింపుగా తీసుకెళ్లి ముత్యాలమ్మ దేవాలయం చుట్టు ప్రదక్షిణాలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ నిర్వాహకులు మల్లికంటి యాకయ్య, మండ వెంకన్న,దామెర్ల వీరన్న, వేపచేడుల శ్రీనివాస్, మంద రవి, గంధసిరి కృష్ణ, కవులూరి పురుషోత్తంరావు, గ్రామపెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ శాఖ దాడులు



నవతెలంగాణ-గూడూరు

మహబూబాబాద్, వరంగల్ జిల్లాల సరిహద్దులో శుక్రవారం రెండు తండాలలో ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో దాడులను నిర్వహించారు. గూడూరు, నర్సంపేట ఎక్సైజ్ శాఖ సంయుక్తంగా నిర్వహించిన దాడుల్లో గూడూరు మండలంలోని చిన్న ఎల్లాపురం గ్రామపంచాయతీ పరిధిలోని లక్ష్మణ్ తండా, వరంగల్ జిల్లా ఖానాపురం మండలం నాజీ తండా, బోటి మీది తండాలలో 175 లీటర్ల కాచిన సారాయి, 30 కేజీల చక్కెర, 59 లీటర్ల పానకం స్వాధీనం చేసుకొని 9 మందిపై 14 కేసులు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు. ఎలక్షన్ కోడ్ అమలు నుండి ఇప్పటి వరకు గూడూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో నాటు సారా స్థావరాలపై విస్తృత దాడులు నిర్వహించి 81 కేసులు నమోదు చేసి 43 మంది వ్యక్తులను అరెస్టు చేసినట్లు, 1368 లీటర్ల నాటు సారా, 1040 కిలోల బెల్లం, 7 వాహనాలను స్వాధీనం చేసుకొని, 7279 లీటర్ల బెల్లం/చెక్కెర పానకాన్ని ధ్వంసం చేసినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా అక్రమంగా మద్యం అమ్ముతున్న బెల్ట్ దుకాణాలపై దాడులు నిర్వహించి 36 మంది వ్యకులపై కేసులు నమోదు చేశారు. 22 మంది పాత నేరస్తులను, అనుమానితులను తహసీల్దార్ల ముందు ఎదుట బైండోవర్ చేసినట్లు బైండోవర్ నిబంధనలను ఉల్లంఘించిన ఇద్దరు వ్యక్తులు లక్ష రూపాయల చొప్పున జురుమాన విధించినట్లు పేర్కొన్నారు. ఈ దాడుల్లో అసిస్టెంట్ కమిషనర్ నాగేంద్రరావు, ఎన్ఫోర్స్మెంట్ సీఐ నాగేశ్వర రావు, స్టార్ స్పోర్ట్స్ సిఐ రమేష్ చందర్, గూడూరు ఎక్సైజ్ సిఐ బిక్షపతి, నర్సంపేట ఎక్సైజ్ సీఐ నరేష్ రెడ్డి, ఎస్సైలు శార్వాణి, రాజేశ్వరి, శిరీష, ఎక్సైజ్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని గౌరారం గ్రామ పంచాయతీ వినోబా నగర్ గ్రామానికి చెందిన జవాజి పెద్ద ఐలయ్య-వెంకటమ్మ కుమారుడు శ్రీను-శృతిల వివా హానికి శుక్రవారం మాజీ ఎమ్మెల్యే హరిప్రియ, మహబూబాబాద్ జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ ఆంగోత్ బిందు నాయక్ హాజరై ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సొసైటి వైస్ చైర్మన్ గంగుల సత్యనారాయణ, బీఆర్ఎస్ మండల నాయకులు దేవి వెంకన్న, వర్రె యాకు పాషా, దేవి అశోక్, జవాజి ప్రవీణ్ కుమార్, దేవి రాము తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే...



దంతాలపల్లి : మండల కేంద్రంలోని పీవీఆర్ ఫంక్షన్‌హాల్లో వేములపల్లి గ్రామానికి చెందిన గుమ్మడవెల్లి ప్రశాంత్, సమత దంపతుల వివాహానికి ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే రామచంద్రనాయక్ శుక్రవారం హాజరై వారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షులు బట్టు నాయక్, డీసీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి, దాట్ల ఎంపీటీసీ కొమ్మినేని సతీష్ తదితరులు పాల్గొన్నారు.

జీడికల్ హుండీ ఆదాయం రూ.1,61,000

నవతెలంగాణ-లింగాలగణపురం

మండలంలోని జీడికల్ గ్రామంలో స్వయంభుగా వెలసిన శ్రీ వీరాచల జీడి కంటి శ్రీరామచంద్రస్వామి దేవాలయంలో శుక్రవారం లెక్కించిన హుండీ ఆదాయం రూ. 1,61,441 ఆదాయం సమకూరినట్లు ఈవో వంశీ తెలిపారు. శ్రీలక్ష్మి వెంకటేశ్వర సేవాసమితి మహబూబాద్ అధ్వర్యంలో ఉండి లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈకార్యక్రమంలో పర్యవేక్షకులు సుమతి నల్లగొండ, అర్చకులు కృష్ణమాచార్యులు బర్గవాచార్యులు సీనియర్ అసిస్టెంట్ రాములు, జూనియర్ అసిస్టెంట్లు మోహన్, భరత్, మల్లేశం సిబ్బంది పాల్గొన్నారు.



కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాబోతుంది

- వివిధ గ్రామాల శాఖ మహిళా అధ్యక్షుల నియామకం
- జిల్లా మహిళా అధ్యక్షురాలు నునావత్ రాధ



నవతెలంగాణ-ఇనుగుర్తి

మండలంలోని కాంగ్రెస్ కార్యాలయంలో కాంగ్రెస్ మహిళఅధ్యక్షురాలు ఒర్రె కవిత ఆధ్వర్యంలో శుక్రవారం వివిధ గ్రామ శాఖ మహిళా అధ్యక్షుల నియామక పత్రాలను జిల్లా మహిళా అధ్యక్షురాలు నునావత్ రాధా అందజేశారు. మండల సెక్రెటరీ లకావత్ స్వాతి, ఉపాధ్యక్షురాలు గుగులోతు స్వప్న, ఇనుగుర్తి టౌన్ దేవులపల్లి యాకలక్ష్మి, రాముతండా సపవత్ మంజుల, అయ్యగారిపల్లి మేకల మంజుల,లక్ష్మీపురం ముత్యాల రమలను ఏకగ్రీవంగా ఆమోదం పొందినవారికి నియామక పత్రాలను అందజేశారు. అనంతరం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించి మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్‌ను గెలిపించాలని ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాధ మాట్లాడుతూ ఇప్పుడు జరుగుతున్న ఎన్నికలు పేదల కోసం కొట్లాడే రాహుల్ గాంధీ బడ వ్యాపారులకు ప్రజా ధనాన్ని దోచిపెట్టే నరేంద్ర మోడీకి మధ్య జరుగుతున్న ఎన్నికలని, లక్షల కోట్ల రూపాయలు పేదల దగ్గర పన్నుల పేరుతో వసూలు చేసి కార్పొరేట్ కంపెనీలకు ధారాదత్తం చేసిన మోడీ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పాలని అన్నారు. ప్రజలు, ప్రజాస్వామికవాదులు, యువకులు, విద్యార్థులు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్‌కి ఓటు వేసి గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు కురెల్లి సతీష్, గ్రామాధ్యక్షుడు గంజి రాజేందర్ రెడ్డి, జిల్లా నాయకులు గుజ్జునూరి బాబురావు, చిన్నాల కట్టయ్య, వెంకన్న, మహేందర్ రెడ్డి, మురళి, ఖాన్, ప్రభాకర్, చరణ్, అజయ్, యాకన్న, కాంగ్రెస్ మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీలో నగదు సీజ్



నవతెలంగాణ-గార్ల

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మండలంలోని సత్యనారాయణ పురం క్రాస్ రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన వాహనాల తనిఖీల్లో లక్ష ఒక వెయ్యి రూపాయల నగదును సీజ్ చేసినట్లు గార్ల, బయ్యారం సిఐ రవి కుమార్‌తెలిపారు. సత్యనారాయణ పురం క్రాస్ రోడ్డులో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ వద్ద స్థానిక ఎస్సై జీనత్ కుమార్‌తో కలిసి శుక్రవారం పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా కొత్తగూడెంకు చెందిన డ్రైవర్ చెన్ను శివలింగం అనే వ్యక్తి ఎటువంటి పత్రాలు లేకుండా నగదును తీసుకుని వెళ్తుండగా చెక్ చేసి నగదును సీజ్ చేసినట్లు చెప్పారు. సరైన ధృవ పత్రాలను తీసుకుని నగదు తిరిగి పొందాలని సూచించారు. ఈ తనిఖీల్లో ఎఫ్ఎస్‌టి టీం సభ్యులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరా పనులు పునరుద్ధరణ



నవతెలంగాణ-గార్ల

గత అయిదు రోజుల క్రితం ఆకాలంగా కురిసిన వర్షం, గాలి దుమారం కారణంగా ముల్కనూరు గ్రామంలో మరమ్మత్తులు చేయాలని స్థానిక ఎంపిటీసి మాళోత్ వెంకట్‌లాల్ సోషల్ మీడియా వేదికగా అధికారులను కోరారు. వెంటనే స్పందించిన కురవి ఎడిఈ రమేష్ శుక్రవారం ముల్కనూరుకు చేరుకొని మండల ఎఈ మహేందర్ బాబు, విద్యుత్ సిబ్బందితో యుద్ధ ప్రాతిపాదికన మరమ్మత్తులు చేపట్టి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. సుమారుగా 25 కుటుంబాలకు చెందిన ప్రజల ఇబ్బందులను సోషల్ మీడియా వేదికగా అధికారుల దృష్టికి తీసుకువెళ్ళగా తక్షణమే స్పందించి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించిన జిల్లా, మండల విద్యుత్ అధికారులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
శనివారం | ఏప్రిల్ 27, 2024 | www.navatelangana.com

కోర్టు ఆవరణలో వాటర్ ఫ్రిడ్జ్ ప్రారంభం

బహుకరించిన కాకులమర్రి లక్ష్మణరావు

నవతెలంగాణ-ములుగు



ములుగు జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ములుగు కోర్టు ఆవరణలో ఏర్పాటు చేసిన కూలింగ్ వాటర్ ట్యాంక్‌ను ములుగు జిల్లా జడ్జి చంద్రకళ, జడ్జి రామ్ మోహన్‌రెడ్డి చేతుల మీదుగా శుక్రవారం ప్రారంభించారు. దీన్ని కక్షిదరులు, కోర్టు సిబ్బంది, న్యాయవాదులకు తాగునీటి ఇబ్బంది లేకుండా 120 లీటర్ల గల కూలింగ్ వాటర్ ట్యాంక్‌ను బార్ అసోసి యేషన్‌కు కీ.శే కాకులమర్రి విజయరామారావు జ్ఞాపకార్థం కాకులమర్రీ లక్ష్మణ్‌రావు బహుకరించారు. బార్ అసోసియేషన్ తరుపున బార్ అసోస యేషన్ అధ్యక్షులు మసరగని వినయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి కన్నొజు సునీల్ కుమార్, సీనియర్ న్యాయవాదులు సారంగపాణి, వేంకటేశ్వరరావు, మేకల మహేందర్, స్వామీదాస్, రాజ్‌కుమార్, రాజేందర్, మానస, సుస్మిత, ప్రతాప్, సంజీవ, రవిప్రసాద్, చిరంజీవి ,అర్చన అభినందించారు.

గంజాయి సేవిస్తున్న యువత అరెస్ట్

నవతెలంగాణ-వాజేడు



వాజేడు మండలంలో ప్రభుత్వ నిషేధిత గంజాయి సేవిస్తున్న ఆరు గురు వ్యక్తులను పోలీసులు అదుపులో కి తీసుకోని కేసు నమోదు చేశారు, పోలీసులు తెలిపిన వివరాలు,కారం జయంత్, కారం పవన్, బోధెబోయిన వినయ్, కారం కష్ణ మనోహర్, కారం శ్రీ రామ్ మడకం పవన్ లను అదుపులోకి తీసుకోని వారి వద్ద గంజాయి పట్టుబడింది. దాని విలువ సుమారు రూ.25వేలు, ఫోన్లు 2విలువ రూ.20వేలు గల వాటిని స్వాధీనం చేసుకుని నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు. కార్యక్రమం లో సీఐ బండారి కుమార్, సివిల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మతోన్మాద బీజేపీని లోక్‌సభ ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలి

ఇండియా కూటమి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్యను అధిక మెజార్టీతో గెలిపించాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు

నవతెలంగాణ-భూపాలపల్లి

మతోన్మాద కార్పొరేట్ విధానాలను అవలంబిస్తున్న బీజేపీని ఓడించి ఇండియా కూటమి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్యను అధిక మెజార్టీతో గెలిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని శ్రామిక భవనంలో జరిగిన సమావేశానికి పార్టీ జిల్లా నాయకుడు వెలిశెట్టి రాజయ్య అధ్యక్షత వహించగా బందు సాయిలు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలలో ఇండియా కూటమి తరపున పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని డాక్టర్ కడియం కావ్యము అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈడీలను, ఐటీలను, సిబిఐలను ఉపయోగించి ప్రతిపక్ష పార్టీ నాయకులను లొంగదీసుకోవడం, లొంగని నాయకులపై అక్రమ కేసులు పెట్టించడం అన్యాయమని అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానాన్ని మోడీ అమలు చేయలేదని



విమర్శించారు. పేదలందరికీ 10లక్షలు ఇచ్చి ఇంటి స్థలం ఇస్తామన్న మాట గాలిలో కలిసిందని ఎద్దేవా చేశారు. రైతు వ్యతిరేక 3 అగ్రి చట్టాలు తెచ్చి రైతాంగం పెద్ద ఎత్తున ఉద్యమించటం వలన ఆ తప్పనిసరి పరిస్థితులలో రద్దు చేసుకోవాల్సిన దౌర్భాగ్య పరిస్థితి మోడీ సర్కార్ కి ఎదురయిందన్నారు. ఇంకా కనీసం మద్దతు ధర ప్రకటించిన పరిస్థితి ఉంది చట్టం కూడా చేయలేదన్నారు. ఉపాధి హామీ చట్టంలో రోజుకు 600 రూపాయలు సంవత్సరానికి రూ.200 రోజుల పనిగా అనిపిస్తామని నిధులు కేటాయించలేదన్నారు. మున్సిపాలిటీ ఏరియాలలో ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయలేదన్నారు. అటవీ హక్కుల చట్టాన్ని నిర్వీర్యం చేసి పోడు భూములకు పట్టకుండా పోడు రైతులు అందరికీ అన్యాయం చేశాడని తెలిపారు. మోడీ పాలనలో దళితుల మీద గిరిజనుల మీద మహిళల మీద మైనార్టీల మీద చిన్న పిల్లల మీద దాడులు హత్యలు, అత్యాచారాలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా కార్మిక చట్టాల్ని మార్చి పెట్టుబడుదారులకు అనుకూలంగా కార్మిక వర్గానికి వ్యతిరేకంగా చట్టాలను నాలుగు కోట్లుగా మార్చి కార్మిక వర్గానికి వ్యతిరేకమైనటువంటి నిర్ణయాలు తీసుకున్నాడన్నారు. మోడీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని రద్దుచేసి మనధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని నిర్ణయించుకున్నాడన్నారు. న్యూటన్ సిద్ధాంతాన్ని రద్దు చేసిందని, బీజేపీని ఓడించి మతోన్మాదాన్ని ఎండగట్టాలని . ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఆకుదారి రమేష్,మేకల మహేందరూ, శేఖర్, శ్రీధరు, లక్ష్మక్క, రాజీని, గోవర్ధన్, కోసరి రమేష్,నరేష్, మహేశ్వరి పాల్గొన్నారు.



ఇసుక లారీలతో రహదారులు ధ్వంసం

నిత్యం ప్రమాదాలు

నవతెలంగాణ-ఏటూరు నాగారం (ఐటీడీఏ)

ములుగు జిల్లాలోని పస్రా నుంచి ముళ్లకట్ట వరకు 163 జాతీయ రహదారి ఇసుక లారీలతో మత్యుగంటికలు మోగిస్తుంది. నిత్యం ప్రమాదాలు కొనసాగుతున్నాయి. ఇక రాత్రి అయితే వాహనదారులు ప్రాణాల అరచేతిలో పెట్టుకొని ప్రయాణిస్తున్నారు. నిత్యం వందలాది ఇసుక లారీలు 163 జాతీయ రహదారి మీద వరంగల్ నుంచి హైదరాబాద్ కి వెళ్లివస్తుంటాయి. వందలాది ఇసుక లారీల అధిక లోడ్‌తో ఈ జాతీయ రహదారి పైన వెళ్తుండటంతో టైర్లు రోడ్డుపై దిగబడిపోయి ఒక సైడ్ మొత్తం నాలుగు నుంచి ఐదు ఇంచుల గాడీలు ఏర్పడుతున్నాయి. పస్రా నుంచి వాజేడు వరకు నిత్యం ద్విచక్ర వాహన దారులు ఈ గాడీలను తప్పించబోయి బోర్ల బొక్కల పడుతున్నారు. కొంతమందికి కాళ్ల చేతులు విరిగి ప్రాణాలతో బయటపడుతుండగా మరి కొంతమంది వారి ప్రాణాలను పో గొట్టుకుంటున్నారు. తలలకు బలంగా గాయలు కావడం జరుగుతుంది. శుక్రవారం ఏటూరునాగారం చెక్‌పోస్టు దాటిన తర్వాత ఓ ద్విచక్ర వాహనదారుడు కిందపడి తలపగిలింది. దీంతో తీవ్ర రక్తస్రావం కావడంతో 108 వాహనంలో ఆస్పత్రికి తరలించారు. ఇలాంటి సంఘటనలు రోజుకో చోట జరగటంతో ప్రాణాపాయ స్థితిలోకి వెళ్తున్న పరిస్థితి నెలకొంది. అంతేకాకుండా కార్లు, ఆటోలు ఈ గాడిల వల్ల వన్ సైడ్ ప్రయాణం చేయడం వల్ల ఎదురెదురుగా వాహనాలు ఢీకొని నిత్యం రక్తాన్ని చిందిస్తున్నాయి. ఇటీవల మండలంలోని జీడువాగు వద్ద ఒక కారు ఇసుక లారీని తప్పించబోయి చెట్టుకు ఢీకొని ఒక పోలీస్ కుటుంబం చిన్న భిన్నం అయింది. ఇలాఎంతోమంది కుటుంబాల్లో కడుపుకోతను నింపుతున్న ఈ రహదారిని వెంటనే మరమ్మత్తులు చేసి ప్రయాణికుల ప్రాణాలు కాపాడాలని ఇసుక క్వారీలను నిలిపివేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని ప్రజలు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.



ఓటు హక్కు వినియోగించుకోవాలి

రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ఓటు హక్కుపై క్రైస్తవ సమాజంలో అవగాహన కల్పించి ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ అన్నారు శుక్రవారం జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలోని సుభాష్ బెతేస్తా ప్రార్థన మందిరంలో బితఐఎం తెలంగాణ క్రిస్టియన్ మైనార్టీ ఆధ్వర్యంలో జరిగిన అవగాహన సదస్సు కు పాస్టర్ బత్తుల రవీందర్ అధ్యక్షత వహించగా తెలంగాణ క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ... క్రైస్తవులకు తెలంగాణ గవర్నమెంట్ క్రైస్తవ కార్పొరేషన్ నుండి ఇచ్చేటువంటి సంక్షేమ పథకాల గురించి, ప్రజాస్వామ్యము లౌకికవాదం రాజ్యాంగం గురించి తెలంగాణ గవర్నమెంట్ క్రైస్తవులకు ఇచ్చే పథకాల గురించి అవగాహన కలిగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బితఐఎం వ్యవస్థాపక అధ్యక్షులు సిహెచ్ రాజీవ్ పాస్టర్స్ సంపత్ రావు, ఆదాము, డేవిడ్, పీటర్, కపాకర్, థామస్, రాజకుమార్, సుమారుగా 100 మంది క్రైస్తవ మత పెద్దలు పాల్గొన్నారు.



కొనుగోలుదారుల వద్ద ఆధార్‌కార్డు సేకరించాలి

డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి

నవతెలంగాణ-మహదేవపూర్

అసాంఘిక కార్యకలాపాలకు పరోక్షంగా అవసరమయ్యే సామాగ్రిని కొనుగోలు చేసే వ్యక్తుల నుంచి ఆధార్ కార్డును తప్పనిసరిగా సేకరించి, భద్రపరచాలని కాటారం డీఎస్పీ గడ్డం రామ్మోహన్‌రెడ్డి సూచించారు. ఈ మేరకు శుక్రవారం కాటారం డీఎస్పీ ఛాంబర్‌లో కాటారం మండల కేంద్రానికి చెందిన ఎలక్ట్రికల్, హార్డ్‌వేర్ దుకాణదారులతో అటవీ జంతువుల వధ కోసం కరెంటు తీగల ఉచ్చులను ఏర్పాటు చేయడంలో కరెంటు సామాగ్రి వాడుతున్న నేపథ్యంలో సమావేశం నిర్వహించారు. వన్యప్రాణుల వేట కోసం ఉపయోగించే సామాగ్రిని అనుమానితులకు, అపరిచితులకు అమ్మవద్దని, తప్పనిసరి పరిస్థితుల్లో అమ్మకాలు చేపట్టిన కొనుగోలుదారుల నుంచి ఆధార్‌కార్డును సేకరించాలని ఆయన అన్నారు. వన్య ప్రాణుల కోసం అమర్చిన కరెంటు ఉచ్చులకు ఇటీవల కాలంలో పశువులు, రైతులు, తాజాగా కాటారం మండలం నస్తూరుపల్లి అటవీ ప్రాంతంలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన సందర్భంగా రహదారి వెంబడి కూంబింగ్ నిర్వహిస్తున్న సిఆర్పిఎఫ్ జవాన్ కరెంటు ఉచ్చులకు మత్యువాత చెందడంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంపై కఠిన నిర్ణయాలను అమలు చేస్తుందన్నారు. ఈ నేపథ్యంలో అటవీ ప్రాంతంలోని వన్యప్రాణుల వధ కోసం ఉచ్చులను అమర్చే వేటగాళ్లను గుర్తించడం, వారిపై వేటు వేసేందుకు పోలీసు శాఖ ఇతర శాఖలతో సమన్వయం చేసుకుంటూ నివారణ చర్యలు చేపట్టినట్లు కాటారం డిఎస్పి రామ్మోహన్‌రెడ్డి, కాటారం ఎస్సై మ్యాక అభినవ్ వివరించారు.

వరంగల్ పార్లమెంట్ మత్స్యశాఖ కాంగ్రెస్ ఇంఛార్జిగా జంగిడి శ్రీనివాస్

నవతెలంగాణ-మల్హార్‌రావు



తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో వరంగల్ పార్ల మెంట్ మత్స్యశాఖ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జిగా మండ లంలోని ఎడ్లపల్లి గ్రామ పరి ధిలోని జంగిడి పల్లికి చెందిన భూపా లపల్లి జిల్లా మత్స్య శాఖ డైరెక్టర్ జంగిడి శ్రీనివాస్‌ను నియ మించినట్లు రాష్ట్ర మత్స్యశాఖ చైర్మన్ మెట్టు సాయికుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ అభ్యరుల గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్లాలని, మత్స్యకారుల పూర్తి మద్దతు కాంగ్రెస్ పార్టీకి ఉంటుందన్నారు.

ఉపాధి హామీ పనులకు కూలీలను మొబలైజ్ చేయాలి

అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల్లో వేగం పెంచాలి

తాగునీటి సమస్య రాకుండా చూడాలి

జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

ఉపాధి హామీ పథకం పనులకు పెద్ద కూలీలు అధిక సంఖ్యలో వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో ఉపాధి హామీ పథకం పనులకు పెద్ద ఎత్తున కూలీలు హాజరు, మంచినీటి సరఫరా, అమ్మ ఆదర్శ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పన పనులు, గ్రామ పంచాయతీల్లో చేపట్టిన పనులు తదితర అంశాలపై ఎంపిడీవోలు, డిపివోలు, మండల ప్రత్యేక అధికారులు, పంచాయతి రాజ్, గిరిజన సంక్షేమ, టి ఎస్ ఈ డబ్ల్యు ఐడిసి, విద్యా శాఖ, పంచాయతి కార్యదర్శులుతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాలలోని అర్హులైన ప్రతి కుటుంబానికి ఉపాధి హామీ పథకం పనుల జాబ్ కార్డులు జారీ చేయాలని ఎంపిడీవోలకు సూచించారు ఉపాధి హామీ ద్వారా కూలీలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని తెలిపారు. కూలీలు తక్కువగా వస్తున్న గ్రామాలలో ఉపాధి హామీ పనులపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. జాబ్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి 100 రోజుల పని దినాలకు తగ్గకుండా పని కల్పించాలని అన్నారు. ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో గత సంవత్సరం కంటే 10 శాతం ఎక్కువ పని దినాలు కల్పించాలన్నారు. గ్రామపంచాయతీల పరిధిలో 200 మందికి తగ్గకుండా ఉపాధి హామీ పథకం పనులకు కూలీలు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.వచ్చేవారం నిర్వహించే సమావేశంలో ఎంపీడీవోలు తమ మండలాలలో ఉపాధి హామీ పనుల్లో ముందు, వెనుకంజలో ఉన్న గ్రామాల సమగ్ర నివేదికలను అందించాలని తెలిపారు. పంచాయితీ కార్యదర్శులు గ్రామ స్థాయిలో ఉపాధి హామీ పనులపై పర్యవేక్షణ చేయాలని అన్నారు.

అమ్మ ఆదర్శ పాఠశాలల్లో జరుగుతున్న మౌలిక సదుపాయాల పనులను వేగవంతం చేయాలని పక్కా ప్రణాళిక బద్ధంగా పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు కషి చేయాలన్నారు. మే 15వ తేదీలోగా చేపట్టిన మేజర్ పనులను పూర్తి చేసి పాఠశాలలు పున ప్రారంభం నాటికి మిగిలిన చిన్న చిన్న పనులను పూర్తి చేయాలన్నారు. జిల్లాలో 271 పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన పనులు చేపట్టాల్సి ఉండగా 209 పాఠశాలలకు ఇంజినీరింగ్ అధికారులు అందచేసిన ప్రతి పాదనలు మేరకు పరిపాలనా అనుమతులు జారీ చేశామని తెలిపారు. ఇప్పటికే అంచనాలలో 25 శాతం నిధులు విడుదల చేయడం జరిగిందని పనుల పురోగతి పై ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యా యులు నిరంతర పర్యవేక్షణ చేయాలని, పనులు సకాలంలో పూర్తి చేయుటకు మైక్రో లెవెల్ ప్రణాళిక రూపొందించి పనుల్లో వేగం పెంచాలన్నారు. పనుల్లో నాణ్యత లోపించకుండా



చూడాలని అన్నారు. పనులకు సంబంధించి కొనుగోలు చేయనున్నసోమవారం నుండి జరుగుతున్న పనులను ఆకస్మిక తనిఖీ చేయడం జరుగుతుందని, అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల్లో జాప్యం జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలలోని గ్రామ సమాఖ్యలు పనుల్లో నాణ్యత పరిశీలించాలని, విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పనకు చేపట్టిన పనులని ఆయన గుర్తు చేసారం. పనుల్లో జాప్యం, ఆసక్తి చూపక పోతే వారి స్థానంలో మరొకరికి తొలగించి, మరొకరికి అప్పగించాలని నూటికి నూరు శాతం పనులు పూర్తి చేయాలని తెలిపారు.

ఎండల తీవ్రత అధికంగా ఉండే అవకాశం ఉన్నందున పక్కా ప్రణాళికలతో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. ఎండల తీవ్రత వల్ల నీటి నిల్వలు అడుగంటి పోయే అవకాశం ఉందని వెంటనే గుర్తించి ప్రత్యామ్నాయంగా వ్యవసాయ, ప్రయివేట్ బోర్ల నుండి త్రాగు నీరు సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉండాలని అన్నారు. మిషన్ భగీరథ పైపు లైన్స్ ద్వారా నీరు సరఫరా చేసే క్రమంలో ఎక్కడైనా సాంకేతిక లోపం తలెత్తినా, పైపులు పగిలిపోవడం, గేట్ వాల్వ్ లీకేజీలు జరగడం లాంటివి జరిగినా తక్షణమే మరమ్మతులు చేపట్టే విధంగా ఎంపిడిఓలు, గ్రిడ్, మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీఓలు మిషన్ భగీరథ, గ్రిడ్ ఇంజనీర్ లు పంచాయతీ కార్యదర్శులు సమన్వయ పరుచుకుంటూ త్రాగు నీటి సమస్య రాకుండా చూడాలన్నారు.గ్రామాలలో త్రాగునీటి బోర్లు మరమ్మత్తుకు గురైతే వెంటనే వాట్సప్ గ్రూప్ లో సందేశం పంపాలని ప్రైవేట్ బోరు వెల్స్ నుండి నీరు అందించాలని పేర్కొన్నారు.గ్రామాలలో ఎక్కడ తాగునీటి సమస్య వచ్చిన సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డిపిఓ నారాయణరావు, జడ్పి సీఈఓ విజయలక్ష్మి, డిఆర్డీఓ నరేష్, గ్రిడ్ ఈ ఈ మాణిక్యరావు, అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, ఎపివోలు, కార్యదర్శులు పాల్గొన్నారు.



ఉపాధి కల్పించిన కాంగ్రెస్‌ను మర్చిపోవద్దు

మంత్రి సీతక్క

నవతెలంగాణ-గోవిందరావుపేట

దేశంలో పేద ప్రజల కోసం ఉపాధి హామీ పథకం చట్టాన్ని తెచ్చి ఉపాధి కల్పించిన కాంగ్రెస్ పార్టీని హస్తం గుర్తును మర్చిపోవద్దని పంచాయతీరాజ్ గ్రామీణాభివద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) అన్నారు. శుక్రవారం మండలంలోని మచ్చాపూర్ గ్రామంలో మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకష్ణ ఆధ్వర్యంలో ఉపాధి హామీ పనుల పరిశీలన, పార్లమెంట్ ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీతక్క హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ మహబాద్ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాంనాయక్‌ను అధిక మెజార్టీతో గెలిపించి పార్లమెంట్ పంపించి, రాహుల్‌ని ప్రధానిని చేయాలని ప్రతి ఒక్కరినీ కోరుతూ ప్రచారాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, జిల్లా, మండల, గ్రామ నాయకులు, యూత్ నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, గ్రామస్థులు అందరూ పాల్గొన్నారు.



మోస పూరిత కాంగ్రెస్‌ను నమ్మొద్దు

బీఆర్‌ఎస్ ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జి బడే నాగజ్యోతి

నవతెలంగాణ-మంగపేట

రైతు రుణమాఫీ విషయంలో రోజుకో మాట మారుస్తూ పబ్బం గడుపుకుంటున్న మోస పూరిత కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మవద్దని బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్చార్జి బడే నాగజ్యోతి అన్నారు. శుక్రవారం మండలంలోని రాజుపేట గ్రామంలో బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ అధ్యక్షతన పార్లమెంట్ ఎన్నికల సన్నాహ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కవిత జడ్పీ చైర్ పర్సన్, బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇన్చార్జి బడే నాగజ్యోతి, ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారంలోకి రాగానే రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తరువాత మాట మారుస్తూ రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మవద్దన్నారు. కేసీఆర్ పాలనలో మండువేసవిలో చెరువులు మత్తడి పోసాయని ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో చుక్కనీరు లేక వెలవెల బోతున్నాయన్నారు. గత ఏడాది వాన కాలంలో సాగుచేసిన వరి పంటకు క్వింటాకు 500 అదనంగా ఇస్తామని ప్రకటించిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మాట మార్చిందని ఆ విషయం రైతులు గమనించాలని అన్నారు. ప్రతి కార్యకర్త ఒక సైనికుల పనిచేసి మాలోత్ కవితక్కను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. సమావేశ అనంతరం తిమ్మంపేట గ్రామానికి వెళ్లిన బీఆర్ఎస్ నాయకులు గ్రామంలోని సీతారాముల విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవానికి హాజరై మొక్కులు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కాకులమర్రి ప్రదీప్ , పోరిక గోవింద నాయక్, మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, పిఏసిఎస్ చైర్మన్ తోట రమేష్, మండల ఉపాధ్యక్షులు యడ్లపల్లి నరసింహారావు, జిల్లా కార్మిక విభాగం అధ్యక్షులు కుర్బాన్ అలీ, మల్లూర్ దేవస్థాన చైర్మన్ నూతిలాకంటి ముకుందాం , పిఏసీఎస్ డైరెక్టర్ సిద్ధంశెట్టి లక్ష్మన్ రావు,పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పకడ్బందీగా పోస్టల్ బ్యాలెట్స్ నిర్వహణ

అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్రా

పోస్టల్ బ్యాలెట్‌పై శిక్షణ కార్యక్రమం

నవతెలంగాణ-ములుగు

పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఐటీడీఏ పీవో చిత్ర మిశ్రా అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సెక్టోరల్ అధికారులు, పోస్టల్ బ్యాలెట్ టీమ్స్‌కు పోస్టల్ బ్యాలెట్ (ఏవీఎస్సీ, ఏవీపీడీ, ఏవీసీఓ, ఏవీఈఎస్) పై అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి చిత్రా మిశ్రా, జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్‌జీతో కలిసి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ, నిబంధనలు, తదితర అంశాలపై దిశానిర్దేశం చేశారు. 85ఏళ్లపైబడిన వయోవద్ధులు, దివ్యాంగులు, ఎసెన్షియల్ సర్వీసెస్ ఓటర్లు, కొవిడ్ బాధితులు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి ఎన్నికల కమిషన్ పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని కల్పించిందని అన్నారు. మే 3నుంచి 8లోగా వారి ఓటును నమోదు చేస్తామని తెలిపారు. ఎసెన్షియల్ సర్వీసెస్ ఓటర్లు ఓటర్ ఫేసిలిటేషన్ సెంటర్ల ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవాలని వివరించారు. ప్రతి ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ల వద్ద ఫ్లెక్సీ లు ఏర్పాటు చేసి ఓటర్లకు అవగాహన కల్పించాలన్నారు. నిబంధనల మేరకు ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ కేంద్రాల



లోపలికి మొబైల్ ఫోన్లను అనుమతించరాదని పేర్కొన్నారు. ఎవరైనా అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతిరోజూ పోస్టల్ బ్యాలెట్ వివరాలను రిజిస్టర్ లలో నమోదు చేసి సరైన విధంగా నిర్వహించి, రిపోర్టును సంబంధిత అధికారులకు అందజేయాలన్నారు. ఇంటి నుంచి ఓటు వేసే ప్రక్రియను వీడియో రికార్డింగ్ తప్పనిసరిగా సరిగ్గా నిర్వహించాలని తెలిపారు. అనంతరం సంక్షేమ భవనంలో ఏర్పాటు చేయనున్న ఫేసిలిటేషన్ సెంటర్‌ను సందర్శించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఆర్డిఓ సత్యపాల్ రెడ్డి, స్థానిక ఎమ్మార్వో విజయభాస్కర్, ఎలక్షన్ డిప్యూటీ తహసిల్దార్ విజయ్ కుమార్, సెక్టోరల్ అధికారులు, పోస్టల్ బ్యాలెట్ టీమ్స్, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

మేడిగడ్డ బ్యారేజ్ బ్రిడ్జి కుంగుబాటుతో సరిహద్దు ప్రజల ఇక్కట్లు

రాకపోకలు నిలిపివేసిన ఎల్అండ్‌టి సంస్థ

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం అంబటిపల్లి గ్రామంలో నిర్మించిన మేడిగడ్డ బ్యారేజ్ వద్ద బ్రిడ్జి కుంగుబాటుతో ఇరు రాష్ట్రాల ప్రజల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. అంతరాష్ట్ర వంతెన కావడంతో ఇరు రాష్ట్రాల ప్రజల అత్యవసరాలు నిత్యం పనులకు బ్రిడ్జి ద్వారా రాకపోకలు జరిగేవి. ఈ బ్రిడ్జి నిర్మాణం కాకముందు గతంలో గోదావరిలో పడవల ద్వారా నిత్యం ప్రయాణించేవారు. బ్రిడ్జి నిర్మించడంతో చుట్టు గ్రామాల ప్రజలకు ప్రయాణం సులభంగా మారింది. మహారాష్ట్ర-చత్తీస్గడ్ రాష్ట్రాల నుంచి వెళ్లి ప్రజలు తెలంగాణలోని పట్టణ ప్రాంతాలలో వాణిజ్య వ్యాపారాలు నిర్వహించడానికి, అత్యవసర పరిస్థితులు ఆస్పటల్ వెళ్లడానికి ఈ వంతెన ద్వారానే రాకపోకలు కొనసాగించేవారు గోదావరి అవతలి ప్రాంతంలో తెలుగువారే కావడంతో తెలంగాణ ప్రజలు ఇచ్చిపుచ్చుకునే ఆనవాయితీ ఉంది. పెళ్లిళ్ల ఇలా అనేక శుభకార్యాలకు రాకపోకలు నిత్యం జరుగుతున్నాయి. కొద్ది రోజుల క్రితం బ్రిడ్జి కుంగి పోవడంతో రాకపోకలు నిషేధించడం జరిగింది. దీంతో చుట్టూ గ్రామాల ప్రజలు



తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. తమ అత్యవసరాలు తీసుకోవడానికి కనీసం టూ వీలర్ వెహికల్ అయినా అనుమతించాలని ఎల్ అండ్ టి సంస్థ అధికారులను ప్రభుత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారు.

అమ్మా ఫౌండేషన్ చేయూత

నవతెలంగాణ-వెంకటాపురం

మండలంలోని ఒంటిచింతలగూడెంలో జరిగిన అగ్నిప్రమాదంలో ఇల్లు కాలి పోయిన బాధితులకు అమ్మా ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం చేయూతను అందించారు. వ్యవస్థాపక అధ్యక్షుడు పీర్ల కష్ణబాబు ఆదేశాల మేరకు ఫౌండేషన్ సభ్యులు బాధిత కుటుంబాన్ని పరామ ర్శించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుని ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరారు. ఈ సందర్భంగా అమ్మ ఫౌండేషన్ అధ్యక్షులు శ్రీ పీర్ల కష్ణబాబు, బాధిత కుటుంబానికి రూ. 5వేల ఆర్థిక సాయంతో పాటు రూ. 3వేల నిత్యవసర సరుకులు అందించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు అమ్మ ఫౌండేషన్‌ని అభినందించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ సభ్యులు సమ్మయ్య, శ్రీను, భాస్కర్, రాజుకుమార్ తదితరులు పాల్గొన్నారు.



జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో గ్రావిటీ కళాశాల ప్రభంజనం

జాతీయస్థాయిలో 370వ ర్యాంకు సాధించిన కాళేశ్వరం విద్యార్థి

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాలేశ్వరం గ్రామానికి చెందిన గాడిపెల్లి అంజయ్య ఇటీవల ఎన్ టి ఏ విడుదల చేసిన జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో గ్రావిటీ జూనియర్ కళాశాలలో ఆలిండియా 370 ర్యాంక్ సాధించారని గ్రావిటీ కళాశాల చైర్మన్ దబ్బేట మహేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విద్యార్థి మహాదేవపూర్ గ్రీన్ వుడ్ పాఠశాలలో పదో తరగతి పూర్తి చేసి మంచి ఫలితాలు సాధించడం పట్ల గ్రావిటీ కాలేజీ యజమాన్యం అతనిని సన్మానించి అభినందించారు. తమ గ్రామానికి చెందిన విద్యార్థి ఇంత గొప్ప ర్యాంకు సాధించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.



మానసిక ఒత్తిడిని జయించి ముందుకు సాగాలి

జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

మానసిక వత్తిడిని జయించి ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో మంచినీటి సరఫరా, అమ్మ ఆదర్శ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పన, గ్రామ పంచాయతీల్లో చేపట్టిన పనులు, ఉపాధి హామీ పథకం పనులు తదితర అంశాలపై ఎంపీడీవోలు, డిపివోలు, మండల ప్రత్యేక అధికారులు, పంచాయతి రాజ్, గిరిజన సంక్షేమ, టిఎస్ఈ డబ్ల్యూ ఐడిసి ఇంజినీరింగ్, పంచాయతి క విద్యా శాఖ, పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటీవల గణపూర్ మండలం, కరకపల్లి గ్రామ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న పల్లెబోయిన శ్రావణి మరణానికి శ్రద్ధాంజలి ఘటించి, రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ బయం, దిగులుతో సమస్యలు అధిక మవుతాయని, వాటన్నిటినీ అధిగమిస్తూ ధైర్యంగా జీవించాలని అన్నారు. విధుల నిర్వహణలో ఏదేని సమస్య వస్తే ఎంపిడిఓ, డిపిఓ దష్టికి తేవాలని అక్కడ పరిష్కారం కాని పక్షంలో నేరుగా తనకు తెలియ చేయాలని అన్నారు. ప్రతి రోజు సాయంత్రం 4-7 గంటల వరకు కలెక్టరేట్ నందు అందుబాటులో ఉంటానని కార్యదర్శులు నేరుగా కలసి సమస్యను చెప్పాలని తెలిపారు. సమస్యను మనలోనే దాచుకుని మదన పడటం వల్ల అది అనేక రుగ్మతలకు దారి తీస్తుందని, తద్వారా మనసులో మానసిక సంఘర్షణ జరిగి ఆత్మహత్యల వైపు నడిపిస్తుందని అన్నారు. ఎలాంటి బిడియం లేకుండా నిస్సంకోచంగా తెలియచేయడం వల్ల వత్తిడి తగ్గి మనసు ప్రశాంతత సంతరించుకుంతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ సిబ్బంది విధుల పట్ల సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని, నిధులు మంజూరులో అత్యంత జాగ్రత్తగా ఉండాలని అన్నారు. విధుల పట్ల క్రమశిక్షణ, అంకితభావం కలిగి ఉండాలని, మానసికంగా కంగిపోయి క్షణికావేశంలో అఘాయిత్యాలకు పాల్పడి విలువైన ప్రాణాలను తీసుకోవద్దని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డిపిఓ నారాయణరావు, జడ్పి సీఈఓ విజయలక్ష్మి, డిఆర్డీఓ నరేష్, గ్రిడ్ ఈ ఈ మాణిక్యరావు, అన్ని మండలాల మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, ఎపివోలు, పంచాయతి కార్యదర్శులు పాల్గొన్నారు.



సాయన్న సేవలు మరువలేనివి

-ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి

నవతెలంగాణ-గణపురం

తెలంగాణ తొలి మలి ఉద్యమకారుడు దివంగత సాయన్న సేవలు మరువలేనివని ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి అన్నారు. ఇటీవల అనారోగ్యంతో మరణించిన ముక్కెర సాయిలు దశదిన కార్యక్రమం శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ సిరికొండ హజరై సాయిలు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 23ఏండ్లుగా సాయన్న తన వెంటే ఉండి టీఆర్ఎస్ పార్టీకి ఎనలేని సేవలు అందించారని ఆయన సేవలను కొనియాడారు. సాయిలు కుటుంబానికి బీఆర్ఎస్ ఎల్లవేళలా అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు బైరగాని కుమారస్వామి, జన్నయ్య, కసిరెడ్డి వెంకన్న, మామిడి నరసింహస్వామి, మొటపోతుల చందర్ గౌడ్, తంగెళ్లపెల్లి వెంకట్, అకుల తిరుపతి, పులిగిల్ల సమ్మయ్య, కొవ్వూరి శ్రీనివాస్, ల్యాదల్ల శంకర్, రమణాచారి, తదితరులు ఉన్నారు.

భవిష్యత్ కోసం కాంగ్రెస్‌ను గెలిపించాలి

బీజేపీ, బీఆర్ఎస్‌కు ఓటు అడిగే హక్కు లేదు

పెద్దపెల్లి డీసీసీ ప్రధాన కార్యదర్శిఎండీ మతిన్‌ఖాన్

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

రాబోయే భవిష్యత్ కోసం కాంగ్రెస్ పార్టీని గెలపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని డీసీసీ కార్యదర్శి మతిన్‌ఖాన్ అన్నారు. మండల కేంద్రంలోశుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాటాడారు. రాష్ట్రంలో ఓట్లు అడిగే నైతిక హక్కు కాంగ్రెస్‌కు తప్ప ఏ పార్టీకి లేదన్నారు. నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షను నెరవేర్చడానికి రాష్ట్రం ఇచ్చింది కాంగ్రెస్ అని గుర్తు చేశారు. రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాంధీ రుణం తీర్చుకోవాల్సిన సమయం వచ్చిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన 6గ్యారంటీలలో ఐదింటిని కాంగ్రెస్ పార్టీ అమలు చేసిందని, ప్రజలు పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్‌కి తగిన బుద్ధి చెప్పాలన్నారు. హిందూ ముస్లిం బాయ్ బాయ్ అనేలా ఉన్న వాతావరణంలో బీజేపీ కులం మతం పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, మాజీ సీఎం కేసీఆర్ ఇద్దరు కవల పిల్లలు లాంటివారని, రాష్ట్రంలో కెసిఆర్‌ను ప్రజలు గద్దె దించినట్లు, కేంద్రంలో మోడీని కూడా గద్దె దించాలని కోరారు.

గంజాయి స్వాధీనం : వ్యక్తి అరెస్టు

నవతెలంగాణ-పలిమెల

మండలంలోని పంకెన గ్రామంలో గల బస్టాండ్ సమీపంలో నమ్మదగిన సమాచారం మేరకు పలిమెల ఎస్సై తమాషా రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం పోలీస్ సిబ్బంది పాగే రాజు అనే వ్యక్తి నుంచి 350 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకుని, అతన్ని అరెస్టు చేసినట్టు తెలిపారు.

బాల్య వివాహాలు సమాజ అభివృద్ధికి ఆటంకాలు

ఎంపీడీవో జవహర్‌రెడ్డి

నవ తెలంగాణ-గోవిందరావుపేట

బాల్య వివాహాలు సమాజ అభివద్ధికి ఆటంకాలుగా మారుతాయనీ ఎంపీడీవో జవహర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో ములుగు జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిరోధక అధికారులైన పంచాయతీ సెక్రటరీలకు వివాహాల నమోదు చట్టం, బాల్య వివాహాల నిరోధక చట్టం పైన సెన్సిటైజేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీడీవో జవహర్‌రెడ్డి, జిల్లా బాలల పరిరక్షణ అధికారి జే.ఓంకార్‌లు హాజరై మాట్లాడారు. గ్రామ పరిధిలో సిఎంపిఓలుగా పంచాయతీ కార్యదర్శులు ఉంటారని తెలిపారు. బాల్య వివాహాలు జరుగుతున్నాయని సమాచారం అందిన వెంటనే స్పందించి, బాల్య వివాహం ఆపేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా బాలల పరిరక్షణ విభాగం, 1098నుండి సిబ్బందికి సమాచారం అందించినట్లైతే తగిన సపోర్టు ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీఓ సాజిదాబేగం, ఏపీఓ ప్రసన్న, డీసీపీయూ విభాగం బండారి జ్యోతి, ఆయా గ్రామాల పంచాయతీ సెక్రెటరీలు, ఫీల్డ్ ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు.

ఆశా కార్యకర్త కుటుంబాన్ని ఆదుకోవాలి

నవతెలంగాణ-ములుగు

విధి నిర్వహణలో భాగంగా ఓ డెలివరి కేసు వద్దకు వెళ్తుంటే నాగర్ కర్నూల్ జిల్లా లింగాల మండల కేంద్రానికి చెందిన ఆశా వర్కర్ లీలావతి మృతి చెందింది. వెంటనే ఆమె కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, దహన సంస్కరాల కోసం రూ.50వేలు తక్షణమే ఇవ్వాలని ములుగు జిల్లా సీఐ టీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు రత్నం నీలాదేవి, జిల్లా ఉపాధ్యక్షులు గుండెబోయిన రవిగౌడ్ చేశారు.

తాగునీటి ప్లాంట్ ఏర్పాటుకు శ్రీకారం

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని బుస్సాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో బాలవికాస సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛమైన తాగునీటి ప్లాంటు ఏర్పాటుకు శుక్రవారం శ్రీకారం చుట్టారు. గ్రామస్తులు స్వచ్ఛమైన త్రాగునీటి ప్లాంట్ ఏర్పాటు కోసం బాలవికాస సంస్థను గతేడాది నుండి సంప్రదిస్తున్న క్రమంలో సంస్థ మేనేజ్మెంట్ గ్రామస్తులతో మీటింగ్‌లో పాల్గొని వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు అంగీకారం తెలిపారు. దీనికి గ్రామ పెద్దల సమక్షంలో ఒక కమిటీని నియమించి శుక్రవారం నుండే ప్లాంట్ పనులకు శ్రీకారం చుట్టారు. ప్లాంట్ ఏర్పాటుకు సహకరించిన బాలవికాస సంస్థకు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

ప్రణాళికాబద్ధంగా తాగునీటిని అందించాలి

పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ ప్రత్యేక కమిషనర్ బి షఫీ ఉల్లా

నర్సరీ ప్లాంటేషన్లలో మొక్కలకు నిరంతరం నీరు అందించాలి

నవతెలంగాణ-ములుగు

గ్రామాలలో ప్రజలకు ప్రణాళిక బద్ధంగా త్రాగునీరు అందించాలని, నర్సరీ ప్లాంటేషన్‌లలో మొక్కలకు నిరంతరం నీరు సమద్ధిగా అందించాలని పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ ప్రత్యేక కమిషనర్ బి.షఫీ ఉల్లా అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ ప్రత్యేక కమిషనర్ బి.షఫీ ఉల్లా, జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి. శ్రీజ , డిఆర్డిఏ శ్రీనివాస్ కుమార్ లతో కలిసి గ్రామాలలో తాగునీరు సరఫరా, నర్సరీల నిర్వహణ, ఉపాధి హామీ పథకం పనితీరుపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీరాజ్ రూరల్‌డెవలప్మెంట్ ప్రత్యేక కమిషనర్ బి.షఫీ ఉల్లా మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలకు తాగునీటిని అందించాలని, నర్సరీ ప్లాంటేషన్ మొక్కలకు సకాలంలో నీరు అందించాలని సూచించారు. గ్రామాలలో ఉండే ప్రత్యేక అధికారులు నర్సరీల పెంపకంపై యాక్షన్‌ప్లాన్ సిద్ధం చేసుకోవాలన్నారు. నర్సరీల నిర్వహణ విషయంలో సిబ్బంది నిర్లక్ష్యం వహించకూడదని నర్సరీ పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. తాగునీటి సరఫరా నర్సరీ ప్లాంటేషన్ పెంపకంలో గ్రామ స్థాయిలో సమస్యలు తలెత్తితే వాటిని వెంటనే త్వరితగతిన పరిష్కరించాలని, సమస్య తీవ్రతను బట్టి సంబంధిత ఉన్నతాధికారుల దష్టికి తీసుకురావాలని తెలిపారు. స్వచ్ఛభారత్ మిషన్లో భాగంగా అన్ని గ్రామాలు క్లీన్ అండ్ గ్రీన్‌గా ఉండాలని టాయిలెట్స్ కమ్యూనిటీ సోప్ పిట్స్ ఏర్పాటు చేయాలని, గ్రామాలలోని వ్యర్థాలను గ్రామపంచాయతీ ట్రాక్టర్స్ ద్వారా సేకరించి సెగ్రిగేషన్ షేడ్స్ లో జమ చేయాలని పేర్కొన్నారు. గ్రామాలలో ప్లాస్టిక్ రీసైక్లింగ్ చేయాలని ఏదైనా గ్రామంలో ప్లాస్టిక్ వ్యర్థాలు తొలగించకపోతే ఆ స్థానిక గ్రామపంచాయతీ కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో లను ఆదేశించారు. మండల పరిషత్ డెవలప్మెంట్ అధికారులు ఉపాధి హామీ పనులపై ప్రత్యేక దష్టి పెట్టాలని గ్రామస్థాయి సిబ్బందితో సమీక్ష సమావేశాలు నిర్వహించాలని సూచించారు. ఉపాధి హామీ పనులలో ప్రతి గ్రామం నుంచి రోజువారిగా 150 మంది కూలీలు పాల్గొనే విధంగా వారికి 250 రూపాయలు కూలి వచ్చే విధంగా చూడాలని, పని ప్రదేశాలలో తప్పని సరిగా షెడ్ నెట్స్, త్రాగు నీరు , మెడికల్ కిట్, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్స్ అందుబాటులో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిడిఈజీఎస్ వెంకటనారాయణ, మండలాల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు, గ్రామాల ప్రత్యేక అధికారులు , డిఆర్డిఏ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో పలువురి చేరిక



నవతెలంగాణ-గోవిందరావుపేట

కాంగ్రెస్ పార్టీలోకి బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు సూరపనేని సాయికుమార్‌తో సహా సుమారు 200 మంది కార్యకర్తలు శుక్రవారం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. శుక్రవారం మండల కేంద్రంలో మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకష్ణ ఆధ్వర్యంలో జరిగిన మండల ముఖ్య నాయకుల సమావేశానికి ముఖ్య అతిథిగా మంత్రి సీతక్క హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల కేంద్రం, రాఘవపట్నం గ్రామాల నుంచి బీఆర్ఎస్ పార్టీ నుంచి బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సూరపనేని సాయికుమార్ ఆధ్వర్యంలో సుమారు 200పైగా కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా సీతక్క గారు మాట్లాడుతూ నూతనంగా కాంగ్రెస్ పార్టీలోకి విచ్చేసిన వారందరికీ స్వాగతం తెలుపుతూ, ప్రతి ఒక్కరికీ అండగా నేను ఉన్నానని, అందరూ ఐకమత్యంగా ఉండి కాంగ్రెస్ పార్టీ మహబూబాద్ ఎంపీ అభ్యర్థి గెలుపు కోసం కషి చేసి, రాహుల్ గాంధీ గారిని ప్రధాన మంత్రి చేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, జిల్లా, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాల్లు, యూత్ నాయకులు అందరూ పాల్గొన్నారు.



హస్తం గూటికి చేరిన భూక్యా సుమలత

బిఆర్ఎస్ పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి భూక్య సుమలత తన పదవికి రాజీనామా చేసి శుక్రవారం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. మండలం లోని పస్ర గ్రామానికి చెందిన తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నాయకురాలు, బి.ఆర్.ఎస్. పార్టీ ఉమ్మడి

వరంగల్ జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి భూక్యా సుమలత బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసి మంత్రి దనసరి సీతక్క ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. సీతక్క ఆమెకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకష్ణ, సహకార సంఘం అధ్యక్షులు పన్నాల ఎల్లారెడ్డి, ఎస్.సి. సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి సుధాకర్,

వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్, మండల ప్రధాన కార్యదర్శి తేళ్ల హరిప్రసాద్, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు పులుగుజ్జు వెంకన్న, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల ప్రభాకర్, బీసీ సెల్ మండల అధ్యక్షులు కాడబోయిన రవి, వెంకటేష్, జక్కు రణదీప్ పాల్గొన్నారు.

ప్రైవేట్ కళాశాలలకు దీటుగా తాడ్వాయి ప్రభుత్వ జూనియర్ కళాశాల

ఫలితాల్లో దుమ్ము లేపిన జూనియర్ కళాశాల విద్యార్థులు

కార్పొరేట్ కళాశాలలను మించిన అత్యుత్తమ ఫలితాలు

ప్రిన్సిపాల్- లెక్చరర్ల కృషి అమోఘం

నవతెలంగాణ-తాడ్వాయి

ప్రైవేట్ కళాశాలలకు దీటుగా ఏజెన్సీలోని తాడ్వాయి ప్రభుత్వ జూనియర్ కళాశాల పనిచేస్తుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాలలో తాడ్వాయి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినిలు ప్రభంజనం సష్టించారని ప్రిన్సిపాల్ అవిలయ్య హర్షం వ్యక్తం చేశారు. ఇంటర్ ఫలితాల్లో ములుగు జిల్లా తాడ్వాయి మండలం ప్రభుత్వ జూనియర్ కళాశాల జిల్లాల్లో ద్వితీయ స్థానం సంపాదించి, సత్తా చాటింది. కార్పొరేట్ ప్రైవేట్ కళాశాలను మించిన ఫలితాలను సాధించి 'ఔరా' అనిపించుకుంది. కళాశాల ప్రిన్సిపాల్ అవిలయ్య, లెక్చరర్ల బందం కషి వల్లనే ఇందుకు కారణమని మండల ప్రజలు, పేరెంట్స్, మేధావులు, విద్యావేత్తలు విశ్లేషిస్తున్నారు. తాడ్వాయి ప్రభుత్వ కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్షలను దష్టిలో ఉంచుకొని విద్యార్థులకు ప్రత్యేక తరగతులు సైతం నిర్వహించారు. ఈ చర్యలన్నీ ఫలించి కార్పొరేట్ కళాశాలలు బిత్తరపోయేలా ప్రభుత్వ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో అత్యుత్తమ మార్కులతో రికార్డులు సష్టించారు. జట్టి హేమంత్ సెకండ్ ఇయర్ 938/1000 ఎంపీసీ ఫస్ట్ ర్యాంక్, పాయం మేఘన ఫస్ట్ ఇయర్ 444/470 ఎంపీసీ ఫస్ట్ ర్యాంక్, కల్లెబోయిన సాత్విక్ బైపీసీ సెకండియర్ 923 / 1000 ఫస్ట్ ర్యాంక్, సిహెచ్ అనూష ఫస్ట్ ఇయర్ బైపిసి 413 / 440 మార్కులు, ఎండి సనా సీఈసీ గ్రూప్ సెకండ్ ఇయర్ 737 / 1000, జిమ్మిడి రాహుల్ హెచ్ ఇ సి సెకండ్ ఇయర్ ఫస్ట్ ర్యాంక్ 829 / 1000 మార్కులు సాధించారు.



ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరండి :

తాడ్వాయి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరండి, మెరుగైన విద్యను అభ్యసిస్తాం అంటూ ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు కళాశాలలో ఉన్న సదుపాయాలు గురించి తల్లిదండ్రులకు, విద్యార్థులకు వివరిస్తున్నారు. మండలంలోని తాడ్వాయి, కాటాపూర్, బీరెల్లి, మేడారం, నార్లాపూర్, గ్రామాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో విద్యాభ్యాసాల ప్రవేశాల కొరకు ఇంటింటా విస్తతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరడం ద్వారా విద్యార్థులకు ఉచిత విద్య ఉచిత పాఠ్యపుస్తకాలు, స్కాలర్షిప్ సౌకర్యం కలగని విద్యార్థిని తల్లిదండ్రులకు విద్యార్థులకు తెలియజేశారు. అధ్యాపక బందంచే కార్పొరేట్ కళాశాలలకు దీటుగా విద్యాబోధన జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు విధితో పాటు సహా పాఠ్య కార్యక్రమాల్లో భాగంగా సాంస్కతిక పోటీలు, క్రీడలు నిర్వహించడం జరుగుతుంది కూడా అవగాహన కల్పించుతున్నారు.



పల్లె ప్రకృతి వనాలపై పట్టింపేది?

నీరు లేక ఎండుతున్న చెట్లు...

నవతెలంగాణ-చిట్యాల

గత ప్రభుత్వ హాయంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో లక్షల రూపాయలు వెచ్చించి పల్లె ప్రకతి వనాలను ఏర్పాటు చేశారు. పల్లెల్లో పచ్చదనం కోసం ప్రతి గ్రామంలో మొక్కలు నాటి పచ్చదనం ఉట్టిపడేలా గ్రామాలను తీర్చిదిద్దారు. ప్రతి గ్రామ పంచాయతీలో పల్లె ప్రకతి వనాలను ఏర్పాటు చేయడం కోసం సర్పంచ్లను అధికారులు పరిగెత్తించి ఏర్పాటు చేసే వరకు ఒత్తిడి తీసుకువచ్చి ఏర్పాటు చేయించి వివిధ రకాల మొక్కలు అన్ని అంగులతో గేట్లు, ఫెన్సింగ్ లతో ఏర్పాటు చేశారు. చిన్న చిన్న మొక్కలు నేడు పెద్దగా పెరిగి ప్రకతి ప్రియులకు ఆహ్లాదంగా కనిపించేవి ఇటీవల తెలంగాణలో ప్రభుత్వం మారడం వర్షపాతం తక్కువగా నమోదు కావడం చెరువులు ఎండిపోవడం గ్రామాల్లో సరైన వాటర్ రాకపోవడం వల్ల అంతే కాకుండా సర్పంచుల పదవీకాలం ముగియడంతో చెట్లను పట్టించుకునే వారు లేరని ప్రజలు ఆరోపిస్తున్నారు. సర్పంచులు పదవీ సమయంలో ట్యాంకర్లతో చెట్లకు ఎప్పటికప్పుడు నీరు పట్టి పచ్చగా ఉండేందుకు కషి చేశారు. ఈ వేసవిలో నీరు లేక ఎండుతున్న చెట్లు పట్టించుకోని అధికారులు సర్పంచుల పదవీకాలం అయిపోవడంతో పల్లె పకతి వనాలను పట్టించుకున్న నాధుడే కరువయ్యాలని ప్రజలు ఆరోపిస్తున్నారు. మండలంలోని గుంటూరుపల్లి వెంకట్రావుపల్లి సి, రామ్ నగర్ కాలనీ వీటితోపాటు వివిధ గ్రామాలలోని కొన్ని పకతి వనాలు ఎండుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. స్పెషల్ ఆఫీసర్లు గ్రామాల్లో వేర్పాటు చేసిన పల్లె పకతి వనాల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు పేర్కొన్నారు. దీనిపై వెంటనే సంబంధిత జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే స్పందించి పల్లె పకతి వనాలలో చెట్లను కాపాడాలని ప్రజలు, ప్రకతి ప్రియులు వేడుకుంటున్నారు.



తల్లిదండ్రులు విద్యార్థుల పట్ల శ్రద్ధ వహించాలి

ఎస్సై మచ్చ సాంబమూర్తి

నవతెలంగాణ-గణపురం

యువతి యువకులు విద్యార్థిని విద్యార్థుల పట్ల వారి తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని ఎస్సై మచ్చ సాంబమూర్తి కోరారు శుక్రవారం మండల కేంద్రంలోని గణపసముద్రంలో జరుగుతున్న ఉపాధి హామీ పనుల వద్దకు వచ్చి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. యువత చెడు దారి పట్టకుండా ఎప్పటికప్పుడు వారిపై నిఘా ఉంచాలన్నారు. మైనర్లకు ద్విచక్ర వాహనాలు ఇస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యువత గంజాయి పొగా గుట్కా తదితర చెడు అలవాట్లకు బానిసలై వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని తెలిపారు.



అంగన్‌వాడీలో వార్షికోత్సవ సంబరాలు

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలోని అంబటిపల్లి గ్రామంలోని అంగన్వాడి సెంటర్లో సిడిపిఓ రాధిక ఆదేశాల మేరకు. సూపర్వైజర్, అంగన్వాడీ టీచర్లు శ్రీకళ, విజయలక్ష్మి, పద్మ, విజయ, ఆధ్వర్యంలో ఘనంగా వార్షికోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు నుండి ఆరు సంవత్సరాలు పిల్లలకు, తల్లిదండ్రులకు అభివద్ధి సూచిక కార్డులను అందజేసి అవగాహన కల్పించారు. ప్రీ స్కూల్ మెటీరియల్స్‌ను ప్రదర్శించి వాటి గురించి తల్లిదండ్రుల వివరించారు. అనంతరం హ్యాండ్ వాష్‌పై అవగాహన కల్పించి పోషకాహారం పిల్లలకు అందించారు. కార్యక్రమంలో గర్భిణులు బాలింతలు పిల్లలు పాల్గొన్నారు.



గొయ్యి తీశారు..పూడ్చడం మరిచారు

ఇదీ జియో నెట్ వర్క్ సిబ్బంది నిర్వాకం

నవతెలంగాణ-పలిమెల

మండలంలోని సర్వాయిపేట, బూరుగుడెం, దమ్మూర్, నీలంపల్లి, ముఖునూర్, మిగతా మండలాలు కన్నాయిగూడెం, ఏటూరునాగారం ప్రజలు ఈ రూట్‌లోనే ఆయా ప్రాంతాలకు రాకపోకలు కొనసాగిస్తుంటారు. ఇది ముందే ఇరుకు రోడ్డు అదే రోడ్డుపై జియో నెట్ వారు లైన్ కోసం గొయ్యి తీశారు. కానీ పూడ్చడం మరిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అదుపుతప్పి కొన్ని ద్విచక్రవాహనాలు అందులో పడి గాయాలపాలైన ఘటనలు చోటు చేసుకున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి మట్టి కుప్ప తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.